"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

VISALAANDHRA Phone 5301
★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703055

సంపుటి 19 సంచిక 140] విజయవాడ 8—8—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు కాలేజి
ధరణికోట – అమరావతి – గుంటూరు జిల్లా
ఈ దిగువ సుదహరించిన క్లాసులలో కొద్ది సీట్లు మాత్రం కలవు
ప్రీ యూనివర్శిటీ సైన్సు గ్రూపులలో మాత్రమే
(M. P., Bi. P.)
మొదటి బి.కాం. తరగతి, జూనియర్ ఇంటర్‌మీడియట్‌లలో
చేరదలచుకున్న అభ్యర్థులకు.

'రాష్ట్రపతి ఎన్నికల్లో బీహార్ శాసనసభ్యులపై శ్రీ నిజలింగప్ప వత్తిడి'

లోక్‌సభలో సావధాన తీర్మానానికి ఖాడిల్కర్ అనుమతి

స్పీకర్ రూలింగ్‌కు నిరసనగా 50 మంది కాంగ్రెస్ సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 6

బీహార్‌లో గవర్నర్ పాలనను త్వరగా అంతమొందించి, మంత్రివర్గ ఏర్పాటుకు అవకాశం కలిగిస్తానని ఆశ చూపడం ద్వారా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఆ రాష్ట్ర శాసన సభ్యులమీద రాష్ట్రపతి ఎన్నికసందర్భంగా అవాంఛనీయమైన వత్తిడితెస్తున్న విషయమై లోక్‌సభలో చర్చించాలన్న శ్రీ మధులిమాయే సావధాన తీర్మానానికి డిప్యూటీ స్పీకర్ శ్రీ ఖాడిల్కర్ అనుమతించినందుకు కడుపు మంటతో సుమారు 50 మంది కాంగ్రెస్ సభ్యులు ఈరోజు లోక్‌సభలో వాకౌట్ చేశారు.

వాకౌట్ చేసిన వారిలో శ్రీయుతులు యస్. కె. పాటిల్, మాజీ న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్యలు వున్నారు. వాకౌట్‌కు శ్రీ వెంకటసుబ్బయ్య, శ్రీ యన్. పి. సి నాయుడు నాయకత్వం వహించారు.

కాంగ్రెస్‌సభ్యులు వాకౌట్ చేస్తుండగా వామపక్ష ప్రతిపక్షసభ్యులు కేకలువేసి గేలి చేశారు.

శ్రీ నిజలింగప్ప ప్రవర్తనపై చర్చను అనుమతించరాదని న్యాయశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్యలతో సహా కాంగ్రెస్ సభ్యుల అభ్యంతరాలను ఖాడిల్కర్ తోసివేస్తూ రూలింగ్ యిచ్చారు.

శ్రీ నిజలింగప్ప చేస్తున్న ప్రయత్నాలు. రాష్ట్రపతి ఎన్నిక స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, జరగటానికి అవరోధం కల్గిస్తున్నాయని మధులిమాయే అన్నారు.

ఈ తీర్మానం ప్రస్తావన సభలో రాగానే కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య లేచి ఇది ఒక ప్రయివేటు వ్యక్తిపై ఆరోపణ అని. దీనిని సభలో చర్చకు తీసుకోరాదని అన్నారు. దీనికి న్యాయశాఖ మంత్రి ఎలా జవాబు చెప్పగలరో ? అర్థం కావటం లేదని చెప్పారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ ఖాడిల్కర్ మాట్లాడుతూ "రాష్ట్రపతి ఎన్నిక అనేది అత్యున్నత పదవికి జరిగే ఎన్నికగనుక. ఈ ఎన్నికసందర్భంలో ఎటువంటిరూపంలోనూ ఒత్తిడి పనికి రాదని చెప్పారు. నిజలింగప్ప ప్రయత్నాలు గురించి వచ్చిన వార్తలను ఖండించవచ్చుననీ కాని నిన్నటివరకు అటువంటి ఖండన ఏదీరాలేదని తెలిపారు. ఇంతవరకు వచ్చిన వార్తలను ఖండించటానికి ప్రభుత్వం ఈ తీర్మానంపై చర్చను వినియోగించుకో వచ్చునని అన్నారు.

నిజలింగప్ప ఒత్తిడి అంటూ వచ్చిన వార్తలను యిప్పుడు ఖండించారు గనుక యిక తీర్మానంపై చర్చ జరగనక్కరలేదని శ్రీ వెంకట సుబ్బయ్య, శ్రీ యన్. పి. సి. నాయుడు అన్నారు.

నిజలింగప్ప వత్తిడి గురించిన వార్త ఏదీ ప్రభుత్వ దృష్టికి రాలేదని అంతకు ముందు న్యాయశాఖ మంత్రి గోవిందమీనన్ అన్నారు. కాని ఒక బీహారు పత్రికలో అటువంటి వార్తవచ్చినట్లు ఈరోజు ఈ తీర్మానం నోటీసు సందర్భంగా తెలిసిందని, ఆ వార్తను ఖండిస్తూ ఢిల్లీ పత్రిక ఒకటి నేడుదయం వార్త వేసిందనీ అన్నారు. అందువల్ల ఈ సమస్యపై చర్చ అనవసరమని చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుల అడ్డువాళ్ళ మధ్య మధులిమాయె లేచి ఏదో ప్రశ్న వేయదోతుండగా, శ్రీ యన్. పి. సి. నాయుడు లేచి

మంత్రి ప్రకటన తర్వాత డిప్యూటీ స్పీకర్ ప్రశ్నలకు అనుమతించినందుకు నిరసన తెలిపి వాకౌట్ చేశారు.

తర్వాత శ్రీ ఎ. కె. సేన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ చేస్తూ ఈ సభా సభ్యుడు కాని ప్రవేటు వ్యక్తి ఏదోచేస్తే దానికి అతడిని యిక్కడ విమర్శించడం సరికాదని అన్నారు "కాంగ్రెసు అధ్యక్షునిపై చర్చ జరగటానికి స్పీకర్ అనుమతించితే మేము తీవ్ర నిరసన తెలుపవలసి వస్తుందని" హెచ్చరించారు.

లోక్‌సభ స్పీకరుగా ధిల్లాన్ ఎన్నికయ్యే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పంజాబుకు చెందిన సీనియరు కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. యస్. ధిల్లాన్ రేపు లోక్‌సభ స్పీకరుగా ఎన్నికవుతారు.

స్పీకర్ పదవికి నేటి మధ్యాహ్నం వరకు ఆయన పేరు ఒక్కటే ప్రతిపాదించ బడింది.

ధిల్లాన్ పేరును ప్రతిపాదిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్‌కు రెండుతీర్మానాలు వచ్చాయి. ఒక ప్రతిపాదనను కాంగ్రెసుపార్టీ ఛీఫ్.విప్. శ్రీ కె. రఘురామయ్య ప్రతిపాదించగా, శ్రీ విభూతి మిశ్రా బలపరచారు. రెండవ ప్రతిపాదనను డిప్యూటీ ఛీఫ్. విప్ శ్రీ పి. పార్థసారధి చేయగా, ద్వైపాయన సేన్ (మరొక ఛీఫ్. విప్.) బలపరచారు.

రేపు ప్రశ్నోత్తరాల సమయానంతరం స్పీకరు ఎన్నిక జరుగుతుంది.

కాంగ్రెసుపార్టీకి మహాలింగం రాజీనామా

మద్రాసు, ఆగస్టు 7

ప్రముఖ కాంగ్రెసువాది, పారిశ్రామిక వేత్త అయిన శ్రీ మహాలింగం కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేశారు.

కాంగ్రెసు అధ్యక్షునికి ఒక లేఖ వ్రాస్తూ పార్టీకి ఏ. ఐ. సి. సి. సభ్యత్వానికి కోయంబత్తూరు కాంగ్రెసుకమిటీ కోశాధికారి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలియచేశారు.

గిరికి ఓటుచేయాలని యునైటెడ్ ఫ్రంట్

కొహిమా, ఆగస్టు 7

నాగాలాండ్ శాసనసభలో ప్రధాన ప్రతిపక్షమైన యునైటెడ్ ఫ్రంట్, రాష్ట్రపతి ఎన్నికల్లో, శ్రీ గిరికి ఓటు చేయాలని నిర్ణయించుకున్నది.

యునైటెడ్ ఫ్రంట్‌కు 9 మంది శాసన సభ్యులు వున్నారు.

అధికారపక్షమైన నాగాలాండ్ నేషనలిస్టు ఆర్గనైజేషన్ శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేయవలసిందిగా తమ సభ్యులకు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

పోలీసు స్టేషన్‌కు ప్రదర్శకుల నిప్పు

హైదరాబాద్, ఆగస్టు 7

సికింద్రాబాద్‌లోని పాత మార్కెట్ పోలీసుస్టేషన్‌కు నేడు కొంతమంది ప్రదర్శకులు నిప్పంటించారు.

నిన్న యీ పోలీసుస్టేషన్ వద్ద జరిగిన కాల్పులలో ఒక విద్యార్థి మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.

ప్రదర్శకులు పోలీసు స్టేషన్ కిటికీలపైన, తలుపులపైన పెట్రోలు పోసి నిప్పంటించారు. తరువాత ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చాయి.

ప్రదర్శనలు ప్రారంభమయినప్పుడు పోలీసు స్టేషన్ ఖాళీగా వున్నది. తరువాత పోలీసులు గుంపును చెదరగొట్టారు.

విద్యార్థి నాయకుని నిర్బంధం

హైదరాబాద్, ఆగస్టు 7

మరో తెలంగాణా విద్యార్థి నాయకుడు శ్రీ మధుసూదన్ రెడ్డిని గతరాత్రి పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ మల్లిఖార్జున్ అరెస్టు తర్వాత ఈయన విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించాడు. మధుసూదన్‌ను విశాఖపట్నం జైలుకు పంపారు.

సికింద్రాబాద్‌లో పూర్తిగా బంద్

పోలీసు కాల్పులకు నిరసన

హైదరాబాద్, ఆగస్టు 7

నిన్న సికింద్రాబాద్‌లో పోలీసులు జరిపిన కాల్పులకు నిరసనగా నేడు సికింద్రాబాద్ నగరంలో పూర్తిగా బంద్ జరిగింది.

హోటళ్లు, రెస్టారెంట్లు, ఎస్టాబ్లిష్‌మెంట్లతో సహా అన్ని దుకాణాలు మూతపడ్డాయి. మార్కెట్టు ప్రాంతంలో నిషేధాజ్ఞలను ధిక్కరించడానికి ఆందోళనకారులు ప్రయత్నించిన సందర్భంలో ఉద్రిక్తత నెలకొన్నది. ఆందోళనకారులను పోలీసులు చెదర గొట్టారు.

ఖాజీ పోలీసు స్టేషన్‌పై కొంత మంది యువకులు దాడిచేసి నిప్పంటించారు. తలుపులను, కిటికీలను ధ్వంసం చేశారు. అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పివేశాయి.

ఈ ఘటన సందర్భంగా అక్కడకు వచ్చిన సబ్‌ఇన్‌స్పెక్టరుపై ఆందోళనాకారులు రాళ్ళు రువ్వారు. పోలీసు బలగాలు పెద్ద సంఖ్యలో రాగానే ఆందోళనాకారులు చెదిరిపోయారు.

ఆందోళనాకారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నగరంలో తిరుగుతూ నిన్న జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తున్న కరపత్రాలను పంచుతున్నారు.

బేగం బజారు ప్రాంతంలో నిషేధాజ్ఞలను ధిక్కరించడానికి ప్రయత్నించిన ఆందోళనా కారులను పోలీసులు చెదరగొట్టారు.

ఈ సందర్భంగా 10 మంది మహిళలను అరెస్టు చేశారు.

నిన్న జరిగిన పోలీసు కాల్పులలో ఒక వ్యక్తి మృతి చెందడం, నలుగురు గాయపడిన విషయం పాఠకులకు విదితమే.

నిన్న కాల్పులు జరిగిన మార్కెట్టు పోలీసుస్టేషన్ భవనంపై నేడు దాడి చేశారు. అయితే ఆ భవనంలోని మందుగుండు సామాగ్రిని, తుపాకులను వేరే ప్రాంతానికి పోలీసులు తరలించి వేసినారు.

10 మంది అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 7

నిషేధాజ్ఞలను ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన 100 మందిని పోలీసులు బేగం బజారువద్ద చెదరగొట్టారు.

ఈ సందర్భంగా 10 మంది స్త్రీలను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

రాష్ట్ర హోంమంత్రి రెచ్చగొట్టే ప్రకటనలు

తెలంగాణాలో నిర్బంధ విధానానికి స్వస్తిచెప్పాలని శ్రీ భూపేష్ డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా తెలియచేశారు.

శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ రాజ్‌నారాయణ్‌లు నిన్న పోలీసులు జరిపిన కాల్పుల విషయమై సభలో ప్రస్తావించారు.

సంఘటనలపై పార్లమెంటు సభ్యులు డాక్టర్ మేల్కోటే, శ్రీ వెంకటస్వామిల నుండి తనకు టెలిగ్రామ్ వచ్చిందని శ్రీ గుప్తా తెలియజేశారు. నిర్బంధ విధానాలకు వెంటనే స్వస్తి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టుచేసిన ఆందోళనకారులను విడుదలచేసి, తాత్కాలికంగా రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన కోరారు.

పోలీసుకాల్పుల్లో 6 గురు నక్సలైట్లు బలి

హైదరాబాద్, ఆగస్టు 7

శ్రీకాకుళంజిల్లాలోని పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో పోలీసులు 6 గురు నక్సలైట్లను కాల్చి చంపారు.

అయితే పోలీసులు జరిపిన రెండు దాడులలో నక్సలైట్లు మృతిచెందినట్లు అధికార యుతంగా ప్రకటించారు.

గాలింపుకై పోయిన పోలీసులపై నక్సలైట్లు కాల్పులుజరిపి, నాటు బాంబులు విసిరివేసినట్లు పోలీసులు ప్రకటించారు. పోలీసులు తిరిగి కాల్పులు జరపగా మొదట ఐదుగురు చనిపోయారు. మరొకరు రెండవ దాడిలో చనిపోయారు. ప్రక్కనవున్న మాటు ప్రదేశాల నుండి కొన్ని తుపాకులను, కత్తులను బాణాలను పోలీసులు వశపరచుకున్నట్లు అధికార ప్రకటనలో తెలియచేశారు.

చెన్నారెడ్డిపై మంత్రి వాసుదేవరావు విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 7

డాక్టర్ చెన్నారెడ్డి, మరి కొంతమంది ప్రజాసమితి నాయకులు తెలంగాణాకు ఇతరుల కన్న ఎక్కువగా హానిచేశారని రాష్ట్ర సమాచారశాఖామంత్రి శ్రీ వి. వాసుదేవరావు విమర్శించారు.

నల్గొండ జిల్లాలోని హుజూరాబాద్ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణా అదనపునిధులు మళ్ళించేందుకు, ఆర్థిక మంత్రిగా పనిచేసిన శ్రీ చెన్నారెడ్డే బాధ్యుడని

(మిగతా 5 వ పేజీలో]

రాష్ట్రపతిగా ముఠా రాజకీయాలకు అతీతమైన వ్యక్తి : హైద్రాబాద్ పత్రికాగోష్ఠిలో శ్రీ గిరి ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 7

ముఠా రాజకీయాలకు అతీతమైన జీవితం, మంచి అనుభవంతోపాటు ప్రగతిశీల దృక్పథం మొదలయిన అర్హతలు భారత రాష్ట్రపతికి కావాలని రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న శ్రీ వి. వి. గిరి నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గ్రూపులకు, పార్టీలకు, ముఠా రాజకీయాలకు, రాజకీయ చిట్కాలకు అతీతంగా రాష్ట్రపతి వుండాలని అన్నారు.

రాష్ట్రపతి కేవలం మెజారిటీపార్టీ విశ్వాసాన్నికాక దేశ ప్రజల విశ్వాసాన్నికూడా చూరగొనాలని అన్నారు.

రాష్ట్రపతి పదవికి తన అభ్యర్థిని నియమించేందుకు మెజారిటీ పార్టీకి హక్కువున్న విషయం వాస్తవం. అభివృద్ధి చెందుతున్న మన ప్రజాతంత్ర రిపబ్లిక్ క్లిష్టదశను ఎదుర్కొంటున్నసమయంలో దేశ అత్యున్నత స్థానానికి అభ్యర్థిని ఎన్నుకునే విషయంలో ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు మెజారిటీ పార్టీ చొరవ తీసుకొని వుండవలసిందని శ్రీ గిరి అన్నారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిని నియమించడంలాంటి సమస్యను విస్తృత ప్రాతినిధ్యం గలిగిన కార్యవర్గం, చివరకు ఎ. ఐ. సి. సి లో చర్చించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

ఈ రకమైన పద్ధతిని అనుసరించకుండానే ఆ సమస్యను అదరాబాదరగా తేల్చివేసిన ఫలితంగానే తాను ఆ నిర్ణయానికి అసమ్మతి తెలిపానని ఆయన అన్నారు.

పత్రికా గోష్ఠికి ముందు శ్రీ గిరి వివిధ పార్టీలకు చెందిన శాసన సభ్యులను కలుసుకుని సంభాషణలు జరిపారు.

శ్రీ గిరితో సంభాషణలు జరిపిన వారిలో శ్రీవి. బి. రాజు డాక్టర్ మేల్కోటే, రిపబ్లిక్ పార్టీ నాయకులు శ్రీమతి ఈశ్వరీభాయి, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ చొక్కారావు, మాజీ మంత్రి శ్రీ గురుమూర్తి తదితరులు వున్నారు.

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా యిచ్చే సమస్యపై నిర్ణయంతీసుకోవడానికి 5 రోజులు పట్టింది. అటార్నీ జనరల్‌తో వివరంగా చర్చలు జరిపినమీదట రాష్ట్రపతి బాధ్యతల నుంచి వైదొలగాను, అని ఆయన చెప్పారు.

అయితే రాష్ట్రపతి వారసుని సమస్యపై ఇటీవల పార్లమెంటు ఆమోదించిన బిల్లులేని పక్షంలో తాను రాజీనామా చేసే అవకాశం ఉండేదికాదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి పదవికి ఖాళీ యేర్పడినపుడు ఉపరాష్ట్రపతిని ఆ పదవిలోకి ఎన్నుకోవాలనే సాంప్రదాయాన్ని అటుంచి, అర్ధ శతాబ్దంపాటు దేశసేవ, అనుభవం, త్యాగం, దేశభక్తి తనకున్నదృష్ట్యా ఆ పదవికి తాను బాగా తగిన వాడినని ఆయన తెలిపారు.

రాజకీయ పార్టీలు తమ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఓటును తమ ఇష్టానుసారం వినియోగించేందుకు స్వేచ్ఛ యివ్వాలని ఆయన పేర్కొన్నారు రాష్ట్రపతిపదవికి కాంగ్రెసుపార్టీ తన అభ్యర్థివిషయం 45 నిమిషాలలోనేనిర్ణయించుకోవటంపట్ల గిరి విచారం వ్యక్తంచేశారు. తమ నిర్ణయంపై గొప్పలు చెప్పుకోవటం మరింత అసహ్యమని అన్నారు.

గాంధీసిద్ధాంతాలను, విశ్వాసాలను గత రెండు దశాబ్దాలుగా మర్చిపోయి ప్రక్కన పెట్టడంజరిగింది సామాన్య మానవుల, కార్మికుల ప్రయోజనాలను నిర్లక్ష్యంచేశారు.

మొదట నేను ట్రేడ్ యూనియనిస్టుననే విషయం అందరికీ తెలుసు, పారిశ్రామిక శాంతికి, పారిశ్రామిక సంబంధాల మెరుగుకు కృషిచేశాననే విషయంకూడా తెలుసు, అర్ధ శతాబ్దంగా కార్మికులు, యజమానులు, నా సేవలను వినియోగించుకున్నారు. అందువలన డి. యం. కె. కమ్యూనిస్టు యస్. యస్.పి, బి. కె. డి, ఇంకా ఇతర పార్టీలు తమ స్వంత చొరవతో నా అభ్యర్థిత్వాన్ని బలపరిచాయి.

జాతిపిత మహాత్మగాంధీ దేశం ముందు వుంచిన సిద్ధాంతాలను అనుసరించే వ్యక్తిని మినహా ఏ రాజకీయ పార్టీలకు చెందినవాడిని కాను. పనిచేసేందుకు,జీవించేందుకుసామాన్య మానవుని జీవితాన్ని సుఖమయంచేసే ప్రాథమిక హక్కులకొరకు నేను నిలబడాను చట్టప్రకారం రాజ్యాంగాన్ని కాపాడి, పరిరక్షించటం, ప్రజాప్రయోజనాల కొరకు సేవ చేయటం రాష్ట్రపతియొక్క బాధ్యత.

రాజ్యసభ అధ్యక్షులుగా 50 మంది చురుకైనవారి గొంతుకలను తన ఒక్క గొంతుకతో అదుపుచేశాను. అందుచేత రాష్ట్రపతి పదవికితాను అసమర్థుడనని తనను విమర్శి-

(మిగతా 2 వ పేజీలో)

మైనరు ఇరిగేషన్‌కు రు. 1125 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 7 ప్రణాళికలకు రు. 1125 కోట్లు కేటా పంచవర్షప్రణాళికలో మైనరు ఇరిగేషన్

(మిగతా2 వ పేజీలో)


విజయవాడ.. శ్రీనివాసమహల్
రాజమండ్రి అప్సర
3 వ వారం
ఏక్‌ఫూల్ దోమాలి
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం. రవి ∙ దర్శకనిర్మాత దేవేంద్రగోయెల్
ఛాయ..కె.కె.మిస్త్రీ ∙ ఆంధ్ర-శ్రీనటరాజ్. సీడెడ్..బాలాజీ


ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారి
ఆదర్శ కుటుంబం
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు కథ, దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
10 వ వారం
నవయుగ

బిర్లా సంస్థలపై సమగ్ర దర్యాప్తు

ప్రధానికి లేఖ వ్రాస్తూ 30 మంది పార్లమెంటు సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 6

బిర్లాల కుటుంబంపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు చేయడానికి వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని 30 మంది పార్లమెంటు సభ్యులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు ఒక లేఖ వ్రాస్తూ డిమాండ్ చేశారు.

దత్ కమిటీ పరిశీలనాంశాల దృష్ట్యా బిర్లాలపై వచ్చిన ఆరోపణలపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వంలోవున్న అనేకమంది పెద్దలు బిర్లాగ్రూపు కంపెనీలపట్ల పక్షపాతం అవ్యాజానురాగం చూపించిన సంఘటనలు అనేకం వున్నాయని దత్ కమిటీ చూపించిన అనేక ఘటనలను వారు ఉదహరించారు.

బిర్లా కంపెనీలపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర సవివర దర్యాప్తు జరిపించే స్థితిలో తాను లేనని పై కమిటీ తన నివేదికలో తెలియచేసింది.

లేఖపై సంతకం చేసినవారిలో శ్రీ మధులిమాయే, జార్జి ఫెర్నాండెజ్, యస్. యం. బెనర్జీ, యోగేంద్రశర్మ, అంద జగన్, జ్యోతిర్మయిబాసు, రామమూర్తి, ద్వివేదీ, హిరేన్‌ముఖర్జీ, త్రిదీబ్ చౌదరి, ముల్లా, సామంత్, యస్. యం. జోషి, అమృత నహాతా, ఆర్. కె. సిన్హా, చంద్రజిత్ యాదవ్, మిశ్రా వున్నారు.

లోయలో బస్సుపడి 32 మంది దుర్మరణం

ఋషికేష్, ఆగస్టు 6

బదరీనాథ్ నుంచి ఒక యాత్రికుల బస్సు ఋషికేష్ వెడుతుండగా 550 అడుగుల లోయలోపడిపోవడంతో డ్రైవర్, కండక్టర్‌తో సహా 32 మంది యాత్రికులు దుర్మరణం పాలయ్యారు.

ఈ దుర్ఘటన వైపాల్‌కోటి, జోషీమఠ్‌ల మధ్య సంభవించింది.

సంజీవరెడ్డి విగ్రహం కేసు కొట్టివేత

శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రభృతులపై

విజయవాడ, ఆగస్టు 6

1966వ సంవత్సరంలో జరిగిన విశాఖ ఉక్కు ఉద్యమం సందర్భంగా విజయవాడలో సంజీవరెడ్డి కంచు విగ్రహాన్ని పడగొట్టారనే నేరారోపణపై 11 మందిపై పెట్టిన కేసును నేడు కొట్టివేశారు.

ఈ కేసును 1966వ సంవత్సరం అక్టోబరు 30వ తేదీన పెట్టారు.

పోలీసులు నేరారోపణ చేసిన 11 మంది ముద్దాయిలలో శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు (పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి), రాధాకృష్ణమూర్తి (సిటీ కమ్యూనిస్టు కమిటీ), మల్లిఖార్జునరావు (నక్సలైట్), హనుమంతరావు (ఏ. టి. ఐ. విద్యార్థి) సన్యాసిరావు (25వ వార్డు కమ్యూనిస్టుశాఖ సహాయ కార్యదర్శి) తదితరులు ఉన్నారు.

IN THE COURT OF
DISTRICT MUNSIFF
AT YELLANDU
O. S. 22/69

Between :

Grama Panchayath, Yellandu, Through Executive Officer, G.P., Yellandu. } Plaintiff

and

P. Venkatanarasaiah — Defendant

To
P. Venkata Narasaiah
R/O Yellandu, Defendant

Whereas the above named plaintiff filed a suit against you for Recovery of Rs.501-82 paisa due to Plaintiff towards House Tax. Summons were sent several times to you but not served So substituted service ordered

Hence you are hereby informed to appear in person or through advocate on 14-8-'69 else the case will be decided exparty.

(by order of the Court)

M. V. NARAYANA RAO,
Advocate for Plaintiff.

బెంగాల్ పోలీసుల గూండాయిజంపై న్యాయ విచారణ

లోక్‌సభలో డిమాండ్; చావన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 6

పశ్చిమ బెంగాల్ శాసనసభలో పోలీసులు జరిపిన గూండా చర్యలపై కేంద్రం న్యాయవిచారణ జరిపించాలన్న డిమాండ్‌ను నేడు లోక్‌సభలో హోం మంత్రి తిరస్కరించారు. కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు పై డిమాండ్ చేయగా వారి డిమాండ్ "అవాస్తవంగా" వుందని చావన్ అన్నారు.

ఈ సమస్యపై హేమబారువా ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన నాలుగు గంటల చర్చకు జవాబు చెబుతూ చావన్ రాష్ట్రప్రభుత్వం పదవీవిరమణ చేసిన ప్రధాన కార్యదర్శిచేత ఒకరకమైన న్యాయవిచారణకు ఆదేశం యిచ్చిందని అన్నారు.

అంతకుముందు కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ రణేన్ సేన్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక సైన్యంగా బ్రిటిష్‌కాలంనుండి అనుభవిస్తున్న హక్కులు కుదించడానికి ఐక్యసంఘటన ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంతో పోలీసులు రెచ్చిపోయారనీ, ప్రభుత్వాన్ని యే విధంగా ఎదుర్కొనలేక "తెరవెనుక వున్న అభివృద్ధి నిరోధకులతో చేతులుకలిపారని అన్నారు.

పశ్చిమ బెంగాల్లో కేంద్రం జోక్యం చేసుకోనేటట్లు చేయడానికి ఈ సంఘటనను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

తూర్పు బెంగాల్ ప్రజలు అయూబ్‌ఖాన్ చర్యలను సహించని విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి అలాగే సరిహద్దుకు యావలివైపునవున్న పశ్చిమ బెంగాల్ ప్రజలు గూడా అయూబ్‌ఖాన్ లాంటివారిని సహించరు" అని అన్నారు.

బెంగాల్ పోలీసుల తిరుగుబాటు నిజానిజాలను తేల్చాలని హేమ్‌బారువా అన్నారు.

రంగా అయాచిత సలహా

బెంగాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించి రాష్ట్రపతిపాలన విధించాలని స్వతంత్రపార్టీ నాయకుడు రంగా అయాచిత సలహా యిచ్చారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో గందరగోళం

ప్రధానిమీద తారకేశ్వరీసిన్హా వ్రాసిన వ్యాసంపై

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరీసిన్హా వ్రాసిన ఒక వ్యాసంపై నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో తీవ్రవాగ్యుద్ధం జరిగింది.

ఇంతవరకూ ఈ పార్టీ సమావేశంలో యిలాంటి ఉద్రేక పూరిత వాతావరణం యెన్నడూ కలుగలేదని యు.ఎన్.ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

రాష్ట్రపతి పదవికి శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నామని చెప్పడానికి యీ సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినా, తారకేశ్వరీ వ్యాసం సమస్యపై చర్చలు ప్రారంభమై గందరగోళం జరిగింది.

కాంగ్రెస్‌పార్టీ ప్రకటిత విధానాలపై సీనియర్ కాంగ్రెసు సభ్యులు దాడిచేస్తున్నా, ఎ. ఐ. సి. సి. యేమాత్రం చర్యలు తీసుకోకుండా వుండడంవల్ల ప్రధాని ఇందిరాగాంధీ ఆందోళన ప్రకటించిందనీ, దానిపై ఈ రోజు చర్చ ప్రారంభం అయిందనీ తెలుస్తున్నది.

పాట్నా నుండి వెలువడే "సెర్చిలైటు" పత్రికలో శ్రీమతి తారకేశ్వరీసిన్హా ఒక వ్యాసం వ్రాస్తూ, 1972 ఎన్నికల తరువాత అధికారం నిలబెట్టుకోవడానికి ప్రధాని ఇందిరాగాంధీ కమ్యూనిస్టులతో చేతులు కలుపుతున్నారని వ్రాశారు.

శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేయవలసిందిగా శ్రీనిజలింగప్పసభ్యులను విజ్ఞప్తిచేసినాయన్న వెంటనే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా అనుయాయులలో ఒకరైన శ్రీ నితిరాజ్‌సింగ్ యీ సమస్యను తీసుకు వచ్చారు.

అంతకుముందు శ్రీ సింగ్ ప్రధానికి, నిజలింగప్పకు ఒక లేఖ వ్రాస్తూ రాష్ట్రపతి ఎన్నిక తరువాత బలాబలాలు తేల్చుకోవడానికి కొందరు ప్రయత్నించుచున్నారని వదంతులు వస్తున్నాయనీ, వాటిని ముందు ఎదుర్కొనాలని తెలిపారు.

సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ సింగ్‌ను మైకు వద్దకు పిలిచి మాట్లాడవలసిందిగా తెలిపింది.

శ్రీ సింగ్, తారకేశ్వరీసిన్హా వ్యాసం చదవడం ప్రారంభించడంతో ఆమె నిరసన తెలియజేసింది. శ్రీ సింగ్ కొన్ని భాగాలు చదవగూడదనీ మొత్తం వ్యాసం చదవాలనీ తారకేశ్వరీసిన్హా డిమాండ్ చేసింది. జవాబు చెప్పే అవకాశం యివ్వాలని గూడా తెలిపింది.

దాంతో, పలువురు సభ్యులు ప్రత్యేకంగా యంగ్‌టర్క్‌లు కేకలు వేశారు. శ్రీ సింగ్‌ను అభ్యంతరం పెట్టగూడదనీ ఆ తర్వాత చదవనీయాలని అన్నారు.

తరువాత మనూభాయ్ పటేల్ లేచి అసలు సమస్య ప్రక్కకి పోయిందన్నారు. శ్రీ సింగ్ లేవనెత్తిన ప్రశ్నను తరువాత చర్చించవచ్చునని అన్నారు.

ప్రధాని డిమాండ్

అనంతరం ప్రధాని ఇందిరా గాంధీ లేచి సీనియర్ కాంగ్రెసు సభ్యురాలు అలాంటి వ్యాసం వ్రాసినపుడు గమనించకుండా వుండలేమనీ, చర్చ జరగాలని అన్నారు. తరువాత నిజలింగప్ప మైకువద్దకు వెళ్ళి సభ్యులను శాంతపరచడానికి ప్రయత్నించారు.

మొత్తం పార్టీఅంతా రాష్ట్రపతి ఎన్నిక మీద కేంద్రీకరించాల్సి వుండగా ప్రస్తుతం ఇలాంటి సమస్యపై తగాదాపడటం మంచిది కాదని అన్నారు.

క్రమశిక్షణా రాహిత్య చర్యలు యేమైనా వుంటే ప్రధానికి, తనకు తెలియచేయాలనీ తరువాత తగు చర్యలు తీసుకోగలనని అన్నారు.

అలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఏదైనా సంఘటనలు జరిగితే వాటిని ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి, అధ్యక్షుని దృష్టికి తెస్తాననీ, తరువాత అధ్యక్షుడు తగు చర్యలు తీసుకొంటారని ప్రధాని జవాబుగా చెప్పారు.

సభ్యులు తనకు వ్రాస్తే ఆ విషయాలపై గట్టి చర్యలు తీసుకొనగలనని నిజలింగప్ప అన్నారు.

దానితో సభ్యులు శాంతించారు. అయితే తారకేశ్వరీసిన్హా శాంతించక తనకు మాట్లాడే అవకాశం యివ్వలేదని అన్నారు.

బెంగాల్ గవర్నర్‌గా శ్రీధవన్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ప్రస్తుతం బ్రిటన్‌లో భారత హై కమిషనర్‌గా వున్న శ్రీ శాంతిస్వరూప్ ధవన్, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులైనారు.

సెప్టెంబర్ మధ్యభాగంలో పదవీబాధ్యతలు స్వీకరిస్తారు.

కేరళ

ప్రభుత్వ ఉత్తర్వు కొట్టివేత

హైకోర్టుచే: కేంద్రఉద్యోగుల కేసుల ఎత్తివేత సమస్యపై

కొచ్చిన్, ఆగస్టు 6

1968 సెప్టెంబర్ 19న జరిగిన కేంద్ర వుద్యోగుల సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై బనాయించబడిన కేసులను కేరళ ప్రభుత్వం ఉపసంహరించుకోవడం చట్టాన్ని ఉల్లంఘించడమేనని కేరళ హైకోర్టు నేడు తెలిపింది.

కేసులు ఉపసంహరిస్తూ విచారణను నిలుపుదల చేస్తూ క్రింది కోర్టులు యిచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది.

ఈ కేసులను తిరిగి విచారించవలసిందిగా క్రింది కోర్టులను హైకోర్టు ఆదేశించింది.

చట్టంలోని లక్ష్యాలను సాధించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం 1968 డిసెంబర్ ఆదేశంద్వారా నేస్తులు చేసిన తప్పును సమర్థించింది" అని హైకోర్టు ప్రకటించింది.

హైకోర్టు ఫుల్ బెంచ్‌లో ప్రధాన న్యాయమూర్తి పి. టి. రమణనాయర్, న్యాయమూర్తి పి. గోవిందనాయర్, న్యాయమూర్తి ఎ. పి. గోపాలన్ నంబియార్ వున్నారు.

కేరళ సర్కిల్ అక్కౌంటెంటు జనరల్ తంతి తపాలాశాఖల అధిపతులుదాఖలుచేసిన రివిజన్ పిటీషన్లను హైకోర్టు అనుమతించింది.

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్న కేంద్ర ఉద్యోగులపై పెట్టబడినకేసులను ఉపసంహరించుకోవడానికి రాష్ట్రంలోని క్రిందికోర్టులు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు యిచ్చిన అనుమతిని సవాల్‌చేస్తూ వీరు పై పిటీషన్లను దాఖలు చేశారు.

కేరళ ఐక్య సంఘటన సంక్షోభ పరిష్కార సూచనలు

శ్రీ ఎ.కె. గోపాలన్ ప్రకటన

తిరువనంతపురం, ఆగస్టు 6

కేరళ ఐక్యసంఘటనలో ఏర్పడిన సంక్షోభం పరిష్కారం అయ్యేందుకు అవకాశాలు బాగావున్నాయని కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ చెప్పారు.

ఐక్యసంఘటన భాగస్వామి పార్టీలు ఆర్. యస్. పి., ముస్లింలీగ్‌లు, సమస్యల పరిష్కారానికి అనుకూలమైన వైఖరి అవలంబించాయని ఆయన అన్నారు.

మార్క్సిస్టుపార్టీకీ, ఆర్.ఎస్.పి., ముస్లిం లీగ్‌లకు మధ్య ఉన్నతస్థాయిలో జరిగిన ద్విపక్ష, బహుళపక్ష చర్చలలో గోపాలన్ పాల్గొన్నారు.

బెంగాల్ జూట్ కార్మిక సమ్మె

తాత్కాలిక భృతి హెచ్చింపు: యజమానుల నిర్ణయం

ప్రధానితో చర్చల అనంతరం గోయంకా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6

బెంగాల్ జూట్ మిల్లు కార్మికులకు తాత్కాలిక భృతిని మంజూరు చేయడానికి ఇండియన్ జూట్ మిల్స్ అసోసియేషన్ నేడు అంగీకరించింది.

రేపిక్కడ భారత ప్రభుత్వానికీ, ఇండియన్ జూట్‌మిల్స్ అసోసియేషన్ ప్రతినిధులకూ, కార్మిక ప్రతినిధులకు మధ్య జరిగే త్రైపాక్షిక చర్చలలో యీ తాత్కాలిక భృతి ఎంత యిచ్చేది నిశ్చయించ బడుతుంది.

ప్రధానితో చర్చలు జరిపిన అనంతరం ఇండియన్ జూట్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ ఆర్. పి. గోయంకా ఈసంగతి ప్రకటించారు.

ప్రధాని విజ్ఞప్తి దృష్ట్యా, మాకు అధికంగా నష్టంవచ్చినా పై నిర్ణయం చేశాము అని ఆయన అన్నారు.

సమ్మె విరమించబడిన తరువాత 'టారిఫ్ కమిషన్ నివేదిక అందచేయబడిన తర్వాత జూట్‌పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం జాగ్రతగా పరిశీలిస్తుందని, వాటిని సానుభూతితో పరిశీలిస్తుందని ప్రధాని హామీ యిచ్చారని ఆయన అన్నారు.

ప్రధానితో జరిపిన చర్చల సందర్భంగా గోయెంకాతోపాటు మరోయిద్దరుపాల్గొన్నారు. చర్చలకు విదేశీవ్యాపార మంత్రి శ్రీ భగత్, కార్మిక శాఖ మంత్రి జైసుఖ్లాల్‌హాథీ హాజరయ్యారు.

బర్డ్‌కంపెనీ రాజీనామా

ఇండియన్ జూట్‌మిల్స్ అసోసియేషన్‌లోని ప్రముఖ కంపెనీ అయిన బర్డ్‌కంపెనీ అసోసియేషన్‌నుండి రాజీనామాచేసినట్లు నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్లపట్ల పై అసోసియేషన్ పట్టువిడుపులులేని వైఖరిని అవలంబిస్తున్నందుకు నిరసనగా యీ కంపెనీ రాజీనామా చేసింది.

కెనడానుంచి రు. 18.9 కోట్ల రుణం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

అత్యవసర వస్తువులు, ఎరువులు దిగుమతిచేసుకునేనిమిత్తం కెనడానుంచి భారత్‌కు రు 18.9 కోట్ల రుణం 1969-70 సంవత్సరానికి వడ్డీలేకుండా లభిస్తుంది.

పై మొత్తం రెండు రుణాల రూపంలో లభ్యమవుతుంది. ఒప్పందంపై నేడుసంతకాలు జరిగాయి. ఈ మొత్తాన్ని 50 సంవత్సరాల లోపుగా చెల్లించవచ్చు. వడ్డీ ఏమీ చెల్లించనవసరంలేదు.

కెనడా హైకమిషనర్ జేమ్స్ జార్జి, భారత ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రెడ్డి ఒప్పందంపై సంతకాలు చేశారు.

దక్షిణ చైనా గని ప్రేలుడులో 300 మంది మృతి

తైపే, ఆగస్టు 5

దక్షిణ చైనాలోని క్వాంగ్ టుంగ్ రాష్ట్రంలో గనిలో ప్రేలుడు సంభవించి 300మందికిపైగా కార్మికులు మృతి చెందారు.

కాంటన్‌కు ఉత్తరంగా 180 మైళ్ళలోని ఎంగ్ తెహ్ గనిలో జూ. 19న ఈ ప్రేలుడు జరిగినట్లు చైనా వార్తాసంస్థ తెలిపింది.

శ్రీ పధక్ ఢిల్లీ పయనం

బెంగుళూరు, ఆగస్టు 6

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసుఅభ్యర్థిగా నిర్ణయమైన శ్రీ జి. ఎస్. పధక్ రేపు ఢిల్లీ వెడుతున్నారు. నామినేషన్ పత్రాలు సమర్పిస్తారు.

తాను ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే, రాజ్యసభలో తాను గడించిన అనుభవం రాజ్యసభ చైర్మన్‌గా పదవీ బాధ్యతలను నిర్వహించడానికి ఉపయోగపడగలదన్నారు.

శ్రీ పధక్ రాజ్యసభలో ఏడు సంవత్సరాలు వున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ బిల్లు కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించా

ఇటలీలో రూమర్ నాయకత్వాన మంత్రివర్గం

రోమ్, ఆగస్టు 6

ప్రధాని మారియానో రూమర్ నాయకత్వాన క్రిస్టియన్ డెమోక్రటిక్ మంత్రివర్గం నేడు ప్రమాణస్వీకారం చేసింది.

జూలై 6న రాజీనామాచేసిన మిశ్రమ ప్రభుత్వ విధానాలనే అమలుపరచగలనని ప్రధాని ప్రకటించారు.

హైకోర్టు ఆదేశాలను అమలుజేయని రాష్ట్రప్రభుత్వం

న్యాయమూర్తుల మందలింపు

హైదరాబాదు, ఆగస్టు 6

హైకోర్టు ఆదేశాలను అమలు జరపడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా దాటవేస్తున్నదని, హైకోర్టు ఆదేశాలను స్వల్పంగా పరిగణిస్తున్నదని నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది.

ఒక సహకార సంఘానికి సంబంధించిన రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి తీర్పుయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కోర్టు ధిక్కారం కాకపోయినా విమర్శించవలసినదని అన్నారు.

రిట్‌పిటిషన్ వాస్తవాలను తెలుపుతూ చాల విచారకరమైన పరిస్థితి అని తెలియచేశారు.

కర్నూలు హనుమాన్ కోఆపరేటివ్ స్టోర్సు వ్యవహారాలకు సంబంధించి అదే స్టోర్సు సభ్యులు రిట్ పిటిషన్‌ను దాఖలు చేయడం యిది మూడవసారి.

ఆ స్టోర్సు మేనేజిమెంటుపై వచ్చిన తీవ్ర ఆరోపణలను దర్యాప్తుచేసిన అనంతరం మేనేజిమెంటును రద్దుచేస్తూ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు ఉత్తర్వు చేశారు.

అయితే ఆ సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రభుత్వంవద్ద రివిజన్ పిటిషన్ దాఖలు చేసి స్టే పొందారు.

తరువాత సొసైటీ సభ్యులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా రివిజన్ పిటిషన్‌ను తీసివేసి సాధ్యమైనంత త్వరలో అంటే మూడునెలలలోపుగానే ఆ సొసైటీకి ఎన్నికలు జరపవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాన్ని అమలు జరపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడంతో మరొక రిట్‌పిటిషన్‌ను దాఖలు చేయగా అంతకుముందుయిచ్చిన ఆదేశాలనే హైకోర్టు యిచ్చింది. రివిజన్ పిటిషన్‌పై వ్యవహారాన్ని నడపడానికి బదులుగా స్టే ఉత్తర్వులో అధికారంలోనున్న మేనేజింగ్ కమిటీ కాల వ్యవధిని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.

ఆ పొడిగింపును సవాలుచేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలుచేశారు.

మేనేజింగ్ కమిటీ కాల వ్యవధిని పొడిగిస్తూ చేసిన ఉత్తర్వులో డిప్యూటీ రిజిస్ట్రారు అధికారాలను దుర్వినియోగపర్చటమేనని నిందింపబడినదని గడువును పొడిగిస్తూ యిచ్చిన ఉత్తర్వు కుటిలబుద్ధితో కూడినదని అసహ్యాకరమైనదని హైకోర్టు తన తీర్పులో తెలిపింది.

ఆ ఉత్తర్వు [illegible] తీర్పునిస్తూ నందున గడువు పొడిగింపు ఉత్తర్వును యిప్పుడు రద్దు చేసినందువల్ల నెరవేరే ప్రయోజనంలేదని తెలుపుతూ హైకోర్టు రిట్ పిటిషన్‌ను త్రోసివేసింది. అయితే ఈ కేసుకు అయిన ఖర్చులను రిట్ పిటిషన్ దారులకు చెల్లించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రెండు ముఠాలమధ్య ఘర్షణలో 69 మందికిగాయాలు

కలకత్తా, ఆగస్టు 6

కలకత్తాలోని పాక్కు సర్కస్ ప్రాంతంలోని ఆసుపత్రి ఎదుట నేటిరాత్రి రెండు ముఠాల ప్రజలమధ్య జరిగిన ఘర్షణలో 69 మందికి గాయాలు తగిలాయి.

ఆసుపత్రి పోలీసువర్గాలద్వారా పై సమాచారం తెలియవచ్చింది.

'సందర్భోచితమైన నగ్నదృశ్యాలు అభ్యంతరకరం కావు'

ఫిలిం సెన్సార్ కమిటీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ఒకకథా సన్నివేశంలో సందర్భోచితమూ, అవసరమూ అయితే ముద్దులు పెట్టుకునే దృశ్యాలను, నగ్నదృశ్యాలనూ చూపడం అభ్యంతరకరం కాదని ఫిలిం సెన్సార్ షిప్‌పై ఏర్పాటయిన ఒక అధికారకమిటీ తెలియ చేసింది.

పంజాబు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ జి. డి. ఖోస్లా నాయకత్వాన నియమింపబడిన ఆ కమిటీ తన నివేదికలో యింకా క్రింది విధంగా తెలిపింది:

ఒక కథను చెప్పేటప్పుడు సందర్భోచితమూ, అవసరమూ అయితే, ముద్దులుపెట్టుకోడం, నగ్నంగావున్న మనుష్యుల చిత్రాలను ఆ షాట్ నుండి తొలగించనవసరం లేదు.

అటువంటి దృశ్యాలు వున్నందువల్ల కొన్ని సినిమాలు ఎంతో భావుకతను కలిగిస్తాయి.

మొత్తంపైన సినిమా అంతా అనవసరపు దృశ్యాలతో నిండివుంటే, అటువంటి సినిమాను నిరాకరించాలని కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది.

నాగార్జునసాగర్‌లో నీటిమట్టం 570 అడుగులు

హైదరాబాదు, ఆగస్టు 6

నాగార్జునసాగర్ రిజర్వాయరులో నీటిమట్టం 570 అడుగులకు పెరిగింది. నీటిమట్టం యింతగా ఎన్నడూ పెరగలేదు.

స్పిల్‌వే మీదుగా వరదనీరు సెకండుకి 6 లక్షల క్యూసెక్ అడుగులు ప్రవహిస్తున్నది.

విజయవాడ బ్యారేజీవద్ద నీటిమట్టం 11.80 అడుగు లున్నది.

చెన్నారెడ్డి ప్రభృతుల రిట్ పిటీషన్లపై తీర్పు వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 6

శ్రీయుతులు చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్‌లతో సహా ప్రత్యేక తెలంగాణా డిటెన్యూలు దాఖలు చేసిన హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్లపై హైకోర్టు తన తీర్పును వాయిదా వేసింది.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెన్షన్‌ను సవాలు చేస్తూ వారు దాఖలు చేసిన రిట్లపై వాదనలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కొమరయ్య, న్యాయమూర్తి శ్రీ కె. రామచంద్రరావులతో కూడిన డివిజన్ బెంచి విన్నది.

సికింద్రాబాద్, కొత్తగూడెం కాల్పులు నిర్హేతుకం

న్యాయ విచారణకు కమ్యూనిస్టు నాయకుల డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 7

ఈనెల 5వ తేదీన కొత్తగూడెంలో జరిగిన కాల్పులపై న్యాయవిచారణ జరిపి అందుకు బాధ్యులైన అధికారులను శిక్షించాలని నిన్న కొత్తగూడెంవెళ్ళి ప్రత్యక్ష దర్యాప్తు సాగించివచ్చిన అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ నేడిక్కడ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

కాల్పులకు గురైన కుటుంబాలకు తక్షణమే తగినంత నష్టపరిహారం చెల్లించాలని ఆయన తెలిపారు.

కొత్తగూడెంలో జరిపిన కాల్పులు పూర్తిగా నిర్హేతుకమైనవని కాల్పులకు ముందు బాష్పవాయువు ప్రయోగం లాఠీఛార్జీ హెచ్చరిక లేకుండానే కాల్పులు జరిపారు. ప్రజలంతా ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి. కాల్పులకు గురైన కుటుంబాలు పట్టణ ప్రజలపట్ల నిస్సందేహంగా మా సానుభూతులను వ్యక్తపరుస్తున్నాం అని ఆయన తన ప్రకటనలో అన్నారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది:

"ఆగస్టు 6వ తేదీన కొత్తగూడెంవెళ్ళాను. ఆ బొగ్గు గనుల పట్టణాన్ని, ఆస్పత్రిని సందర్శించాను. పట్టణం బయటనుంచి శ్రీ వెంగళరావు అనుయాయులు లారీల ద్వారా ప్రజలను సమీకరించిన వాస్తవాన్ని తెలుసుకున్నాను. వారికి వ్యతిరేకులను, చివరకు రోడ్డు ప్రక్కన నిలబడి ఉన్నవారినికూడా కొట్టడానికి వారు తలపడ్డారు".

"ఒక మనిషిని కొట్టావని శ్రీ వెంగళరావుకు విజ్ఞప్తి చేయడానికి వ్యాపారస్తులు, మరికొంత మంది వ్యక్తులు వెళ్ళుతుండగా వెంగళరావు అనుయాయులు హింసాత్మక చర్యలకు తలపడ్డారు. ఆ ప్రాంతంలో సహజంగా అనేక మంది గుమిగూడారు. శ్రీ వెంగళరావు సన్మాన సభకు వ్యాపారస్తులలో అత్యధికులు కూడా రొక్కరూపేణా విరాళం యివ్వడం గమనించదగ్గ విషయం."

"ఆ ప్రజలపై దగ్గరగా గురిచూసి పోలీసులు కాల్పులు జరుపగా కొన్ని తుపాకి గుండ్లు దూసుకుపోయిన ఫలితంగా ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. మిషను పట్టుకునే యువకుడు రామచందర్ మృతిచెందాడు. బయట యేమి జరుగుతున్నదో చూడటానికి ఇంట్లో నుంచి బయటకువచ్చిన 10 యేండ్లబాలుడు దస్తగిరి మృతి చెందాడు. పోలీసులుయేరకమైన హెచ్చరికగాని లేదా ప్రజలను చెదరగొట్టడానికి లాఠీఛార్జీలేదా బాష్పవాయువు ప్రయోగంగాని జరపలేదు. ఒకవేళ రాళ్ళు విసిరినా పోలీసుల ప్రవర్తన సమంజసం కాజాలదు.

"చిన్నపాటి నియంత మాదిరిగా శ్రీ వెంగళరావు చేస్తున్న కవ్వింపు ప్రకటనల మొదటి ఫలితం యిది. గాయపడి ఆస్పత్రిలో వున్న వారిని శ్రీ వెంగళరావు కనీసం మర్యాద కోసమైనా పరామర్శించకపోవడం సిగ్గుచేటైన విషయం."

"ప్రజారోగ్య విలువల పట్ల యేమాత్రం నమ్మకమున్నా ఆయన వెంటనే రాజీనామా చేయాలి."

శ్రీ మహేంద్ర ప్రకటన

గత రెండు రోజులుగా కొత్తగూడెం, సికింద్రాబాదులలో పోలీసుల విచక్షణా రహితమైన, నిర్హేతుకమైన కాల్పులను తీవ్రంగా ఖండిస్తూ హైదరాబాద్ నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర నేడొక ప్రకటన చేశారు.

ఆందోళనను అణచివేస్తానని హోం మంత్రి చేస్తున్న బెదిరింపు ప్రకటనలకు అనుగుణంగానే కాల్పులు జరుగుతున్నాయి. మామూలు పరిస్థితి పునరుద్ధరింపబడిందనే ప్రభుత్వ వాదనను సమర్థించుకోవడానికి స్పష్టంగా కాల్పులపై ప్రభుత్వం ఆధారపడుతున్నదని ఆయన తెలియజేశారు.

ఈ కాల్పులపై ప్రభుత్వం న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రధానికి వెంకటస్వామి టెలిగ్రాం

సికింద్రాబాదులో జరిగిన కాల్పులపై న్యాయవిచారణ జరపాలని ప్రధానికి, మంత్రికి కొంతమంది పార్లమెంటుసభ్యులు శ్రీ వెంకటస్వామి, శ్రీమతి సదాలక్ష్మి టెలిగ్రాం పంపించారు.

కొత్తగూడెంలో ఊరేగింపు

5వ తేదీన కొత్తగూడెంలో పోలీసు కాల్పులలో మృతిచెందినవారి అంతిమయాత్ర శాంతియుతంగా జరిగింది.

అంతిమయాత్రలో పాల్గొన్నవారు హిందూ-ముస్లిం భాయ్, భాయ్ అని నినాదాలుచేశారు. పోలీసు కాల్పులను ఖండించారు.

భూస్వాముల ఆధీనంలోనున్న బంజర్లు ఆక్రమిస్తే శిక్షలట!

శ్రీ పి. తిమ్మారెడ్డి బెదరింపు

కర్నూలు, ఆగస్టు 6

ప్రభుత్వ బంజరు భూములను బలవంతంగా ఆక్రమించుకొనే వారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడొక బెదరింపు ప్రకటనచేశారు.

శ్రీ నాగిరెడ్డి నాయకత్వాన ఉగ్రవాదులు ప్రారంభించిన ఉద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ భూస్వాముల ఆక్రమణలోనున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొన్న వ్యక్తులను శిక్షిస్తామని అన్నారు.

ఆయన గత రాత్రి యిక్కడి విలేకరులతో మాట్లాడుతూ సక్రమ వైఖరితో ఉండే బంజరుభూములను భూమిలేని పేదలకు ప్రభుత్వం పట్టాలిస్తుందని తెలిపారు.

బర్కిలీలోని ఇజ్జేర్ పురాతత్వ మ్యూజియం నుండి సుమారు 50 లక్షలడాలర్ల విలువచేసే వస్తువులు దొంగిలించబడ్డాయి.

ఢిల్లీ హైకోర్టుచే రిట్ త్రోసివేత

బ్యాంకుల జాతీయకరణపై

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పధ్నాలుగు పెద్ద బ్యాంకులను జాతీయం చేస్తూ జారీచేసిన ఆర్డినెన్సు రాజ్యాంగ రీత్యా చెల్లదని సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు నేడు త్రోసివేసింది.

తన మంత్రి మండలితో సంప్రదించకుండా ఆర్డినెన్సును ప్రకటించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి సలహా యిచ్చారని, మాజీ ఐ. సి. యస్. అధికారి ఆర్. పి. కపూర్ తన పిటిషన్‌లో తెలిపారు.

స్వాతంత్ర్యానికి భంగం లేనివిధంగా సోషలిస్టు దేశాల మధ్య వాణిజ్యం

రుమేనియా కమ్యూనిస్టు మహాసభలో సెసెస్క్యూ ప్రసంగం

బుఖారెస్ట్, ఆగస్టు 6

సోషలిస్టు దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధి, సోషలిస్టు కుటుంబంలోని ఆయా దేశాల స్వాతంత్ర్యానికి హాని కలిగించేదిగా వుండరాదని రుమేనియా కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభను ప్రారంభించుతూ అధ్యక్షులు నికోలాయ్ సెసెస్క్యూ కోరారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో రుమేనియా విముక్తికై పోరాడిన సోవియట్ ఎర్రసైన్యం ధైర్యసాహసాలను ఆయన కొనియాడారు.

మహాసభకు హాజరయిన 60 దేశాల ప్రతినిధివర్గాలకు రుమేనియా అధ్యక్షులు స్వాగతం చెబుతూ మొదట సోవియట్ ప్రతినిధివర్గం పేరు పేర్కొని, మహాసభకు సోవియట్ ప్రతినిధివర్గ ఉనికి ఉభయదేశాల పార్టీల మధ్య స్నేహానికి, పరస్పర గౌరవానికి నిదర్శనమని చెప్పారు. శాంతి, సామాజిక ప్రగతికోసం పోరాడే ప్రగతిశీలశక్తుల మధ్య ఐక్యత కిది చిహ్నంఅని స్పష్టం చేశారు.

ప్రప్రథమంగా మహాసభల చర్చలను వినటానికి పశ్చిమ విలేకరులకు అవకాశం కల్పించారు.

రుమేనియా అనుసరించుచున్న విధానాన్ని సెసెస్క్యూ సమర్థించుతూ, తూర్పు యూరప్‌దేశాల మధ్య క్రమనిబద్ధ ప్రతిపాదనను ఖండించారు.

ఈ మహాసభకు 2000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. సకల దేశాలతో, రాజకీయ సామాజిక వ్యవస్థలతో నిమిత్తం లేకుండా ఆర్థిక సహకారానికి రుమేనియా సిద్ధంగా వుందని తెలిపారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని విభేదాల పరిష్కారానికి, సమాన హోదా, నిర్మొహమాటంగా, స్నేహ భావంగా చర్చలు జరపాలని కోరారు.

సెసెస్క్యూ సుమారు 5 గంటలసేపు ప్రసంగించారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితి గురించిన రుమేనియా పార్టీ అభిప్రాయాలను, వైఖరిని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. అధ్యక్షుని ప్రసంగం పూర్తి కాగానే ప్రతినిధులు లేచి దీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

చైనా, క్యూబా, అల్బేనియా, ఉత్తర కొరియా ప్రతినిధి వర్గాలు ఈ మహాసభకు రాలేదు. ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గం సమావేశానికి హాజరయింది.

రుమేనియా అధ్యక్షుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వార్సాసంధిలో, కమికాన్‌లో తమకున్న బాధ్యతలను పూర్తిగా నిర్వహించగలమని అన్నారు.

ప్రపంచ సోషలిజానికి అర్థం వ్యక్తిగతంగా దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని కోల్పోవడంకాదని సోషలిస్టు శిబిరంలో ఆయా దేశాలు స్వతంత్రంగా అభివృద్ధి చెందాలని చెప్పారు.

సోషలిస్టు సమైక్యతకు సమానత్వం చాలా అవసరం. ఒకరి అంతరంగ వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోవటం తగదు అన్నారు.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా సెసెస్క్యూ నేటి రాత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మైనర్ ఇరిగేషన్‌కు రు. 1,125 కోట్లు

[1వ పేజీ తరువాయి)

యుండ బడినట్లు నేడు లోక్ సభలో వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో మైనరు ఇరిగేషన్‌కు అధికతర ప్రాధాన్యత యివ్వబడినట్లు చెప్పారు.

ఈ అంశంపై సుమారు అరగంట సేపు జరిగిన చర్చలో 20 మంది సభ్యులు పాల్గొన్నారు. తమతమ రాష్ట్రాల్లో అదనపు మైనరు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించాలని వారందరూ డిమాండ్ చేశారు.

దేశంలోని కొన్ని భాగాలలో జరిగేవ సౌకర్యాలు ఎక్కువగాకలిగించాలని మిత్ర ప్రసాద్ చేసిన వాదనను మంత్రి తిరస్కరించారు. ఉత్తర భారతంలోనూ, భారతంలోనూ నీటిపారుదల సౌకర్యాలు తక్కువగానే వున్నవని మంత్రి చెప్పారు.

శ్రీ గిరి పత్రికాగోష్ఠి

(1వ పేజీ తరువాయి)

ఉంలో అర్థంలేదు. రాజ్యాంగ అధ్యక్షునితో పోల్చి చూసినపుడు రాష్ట్రపతి పదవి సులభమైనదని శ్రీ గిరి అన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలో వాలానే 4133 మంది ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి. ఇందుకు పెద్దపార్టీ ఐన కాంగ్రెసు ఆదర్శంగానే మిగతా పార్టీలుకూడా ఆ విధానాన్నే అనుసరిస్తాయని అన్నారు. తన అంతరాత్మ ఆదేశం మేరకే రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా పోటీచేస్తున్నానని, అభ్యర్థుల యోగ్యతా యోగ్యతలను పరిశీలించి అంతరాత్మ బోధించిన ప్రకారం ఓటు చేయవలసిందిగా ఆయన ఓటర్లను కోరారు.

1957లో తనను ఉపరాష్ట్రపతి కాంగ్రెసు అభ్యర్థిగానుంచుకున్నపుడు జాతీయ అభిప్రాయాన్ని గురించి యెందుకు ఆలోచించలేదని ప్రశ్నించగా తనను ఎంచుకోవడం అకస్మికంగా జరిగిందని, అందుచేత ఆలోచనకు వ్యవధి లేకుండా పోయిందని శ్రీ గిరి తెలిపారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు

రాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న శ్రీ వి. వి. గిరితో నేటి సాయంత్రం యిక్కడ లేక్‌వ్యూ గెస్టుహౌసులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కొద్దిసేపు చర్చలు జరిపారు.

జనసంఘ్, స్వతంత్ర, సిండికేట్ ముఠాదాడి తిప్పికొట్టాలి

వామపక్ష, ప్రజాతంత్రశక్తులు సమీకృతం కావాలని ప్రొద్దుటూరు సభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఉద్ఘాటన

ప్రొద్దుటూరు, ఆగస్టు 7

జనసంఘం, స్వతంత్రపార్టీ, కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధకులైన సిండికేట్ వర్గాల కలయిక, దాడిని ఎదుర్కొనడానికి వామపక్ష ప్రజాతంత్రపార్టీలు, కాంగ్రెస్‌లోని అభివృద్ధికర విధానాలు బలపర్చే శక్తులు, వారి వెనుకవున్న విశాల ప్రజానీకం సమీకృతులు కావాలని" ఇచ్చట బహిరంగసభలో శ్రీ చండ్ర రాజేశ్వరరావు కోరారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు రాక సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో ఆగస్టు 4వ తేదీన బహిరంగసభ జరిగినది.

సభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. సభకు పట్టణ మధ్యతరగతి, మేధావి, వ్యాపారవర్గాలకు చెందిన సుమారు 6 వేల మంది ప్రజలు హాజరయ్యారు. సభ ప్రారంభములో జిల్లాలోని వివిధ ప్రజాసంస్థల తరపున శ్రీ రాజేశ్వరరావు గారిని పూలమాలలతో సన్మానించారు. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డి ప్రథమంగా ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేసిన శ్రీ రాజేశ్వరరావుని సదస్యులకు పరిచయంచేస్తూ ఆయన భారత కమ్యూనిస్టు ఉద్యమానికి చేసిన కృషిని వివరించారు.

రాజేశ్వరరావు ప్రసంగం

శ్రీ రాజేశ్వరరావు ఉపన్యసిస్తూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ అవలంబించిన విధానాలు, వేసిన ప్రణాళికలు ఏ విధంగా విఫలమైనదీ, ప్రజల కన్నకలలు ఏ విధంగా కల్లలయినదీ విపులంగా వివరించారు. దేశాన్ని ఎదుర్కొంటున్న ఏ ప్రధానమైన సమస్యను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేక పోయిందన్నారు.

నిరుద్యోగ సమస్యనుగూర్చి మాట్లాడుతూ నాలుగవ ప్రణాళికాంతానికి దేశంలో నిరుద్యోగుల సంఖ్య 3 కోట్ల వరకు పెరగవచ్చునన్నారు. ప్రమాదకరమైన ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వానికి నిర్దిష్టమైన పథకమేదీ లేదన్నారు. విద్యాధికవర్గంలో ఉదాహరణకి ఇంజనీరింగ్ పట్టాలు పుచ్చుకున్నవారిలో దాదాపు 80 వేల మంది ఈ రోజు నిరుద్యోగులుగా వున్నారు. అట్లే ఉపాధ్యాయవర్గంలో నిరుద్యోగ సమస్య యున్నది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వానికి చేతకావడంలేదు ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేయడం ద్వారా, టీచర్సు ట్రైనింగు కాలేజీలు మూసివేయడం ద్వారా ప్రభుత్వం ఈసమస్యనుపరిష్కరించాలనుకోవడం శుద్ధ అవివేకం.

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలంటే ప్రతిసారి ప్రభుత్వం తన వద్ద డబ్బు లేదంటున్నది. కాని వచ్చే పదేండ్లలో పిల్లలను పుట్టకుండా జేయడానికని 140 కోట్ల రూపాయలకుపైగా ఖర్చుపెట్ట బోతున్నారు ఇంతకంటె హాస్యాస్పదమైన విషయం వేరే వుందా? అని ప్రశ్నించారు శ్రీ రాజేశ్వరరావు.

ఇటీవలనే శ్రీమతి ఇందిరా గాంధీ దేశంలో 14 పెద్ద బ్యాంకులను జాతీయం చేయడాన్ని మేము అభినందిస్తున్నాం. ఈ జాతీయంద్వారా ప్రభుత్వం చేతికోనికి 2700 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ డబ్బును గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయకూలీ, పేద, మధ్యతరగతి రైతాంగానికి అప్పు నివ్వడంలోను, దేశంలో ఆర్థికంగా వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలోను, చిన్న మధ్యతరగతి పారిశ్రామికులకు, వ్యాపారస్తులకూ అప్పులివ్వడంలోను, ప్రభుత్వరంగానికి చెందిన పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడంలోను వినియోగించాలని మేము కోరుతున్నాము.

బ్యాంకుల జాతీయంతో అభివృద్ధి నిరోధకుల గగ్గోలు

ఈ బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా ఏదో దేశానికి ముప్పువచ్చినట్లు ప్రజలంతా నష్టానికి గురిఅవుతున్నట్లు గుత్తపెట్టుబడిదారులు. వారి పత్రికలు-స్వతంత్ర పార్టీ, జనసంఘం, కాంగ్రెస్ పార్టీలోని అభివృద్ధినిరోధక వర్గాలు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఒక్క విషయంలోనే మన దేశంలోని అభివృద్ధి నిరోధకుల నిజస్వరూపం బట్టబయలైంది. బ్యాంకుల జాతీయకరణ మన దేశంలోని పారిశ్రామిక సంపదలో సగభాగం తమ గుప్పిట్లో పెట్టుకుని దేశ ఆర్థిక విధానాన్ని శాసిస్తున్న 75 గుత్తపెట్టుబడి కుటుంబాలకు తప్ప మరెవ్వరికీ నష్టదాయకం కాదు

అధికారాన్ని తమ చేతుల్లో చేజిక్కించుకొని దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసి నియంతృత్వాన్ని స్థాపించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అప్పుడే యస్. కె. పాటిల్‌లాంటి వారు మనదేశానికి వయోజన వోటింగు పద్ధతి సరిపడదని ప్రచారం ప్రారంభించినాడు. ఈ విషయమై ప్రజలంతా జాగరూకతతో మెలగాలి. జనసంఘం, స్వతంత్రపార్టీ, కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధక సిండికేటువర్గాల కలయిక దాడిని ఎదుర్కొనడానికి వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు, కాంగ్రెస్‌లోని అభివృద్ధికర విధానాలను బలపరచే శక్తులు, వారి వెనుకనున్న విశాల ప్రజానీకం సమీకృతులు కావాలి అని రాజేశ్వరరావు చెప్పారు.

ఇటీవల శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకున్న కొన్ని చర్యలను భారత కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నదంటే అవి దేశ ప్రజలను అభివృద్ధికర మార్గాన కొనిపోయేవి కాబట్టే అని అన్నారు. శ్రీమతి ఇందిరాగాంధిని సంపూర్తిగా కమ్యూనిస్టుపార్టీ వెనక వేసుకొని రావటంలేదని, ఇన్ని ఏళ్ళుగా ఈ దేశంలో పెరిగిపోయిన పాపానికి ఇతర కాంగ్రెసు నాయకులతోబాటుగా ఆమెకు కూడా భాగమున్నదని, అదే విధంగా ఆమె ప్రజలకు వ్యతిరేకమైన విధానాలను అవలంభిస్తే వాటిని వ్యతిరేకిస్తుందని తెలిపారు.

గిరి గెలుపు దేశక్షేమానికి అవసరం

రాబోయే రాష్ట్రపతి ఎన్నికను గురించి మాట్లాడుతూ శ్రీ గిరి నిష్కళంక దేశభక్తుడని, అనేక సంవత్సరాల కార్మిక వర్గ సంఘాల నిర్మాణ దక్షుడని కొన్ని అభివృద్ధికర విధానాలకు ప్రతినిధి యని పేర్కొన్నారు. ఆయనతో పోటీచేస్తున్న శ్రీ సంజీవరెడ్డి పైన కమ్యూనిస్టు పార్టీకి వ్యక్తిగత ద్వేషమేమీ లేదని ఆయన కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధక సిండికేటు అభ్యర్థిగా గుత్తపెట్టుబడిదార్ల వత్తాసుతో రంగంలోకి వచ్చారు. కాబట్టి ఆయన అభ్యర్థిత్వాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. స్వతంత్ర, జనసంఘం లాంటి పార్టీలు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్‌ను మూడవ అభ్యర్థిగా రంగంలోనికి దింపడం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించటానికి వేసిన పథకమేనన్నాడు.

దేశ క్షేమంకోరే ప్రతియొక్కరూ, వారే పార్టీకి చెందిన వారైన శ్రీ గిరి విజయానికి కృషి చేయాలని. విజ్ఞప్తి చేస్తూ శ్రీ రాజేశ్వరరావు ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య తన ఉపన్యాసాన్ని ముగించారు.

(వి. వి.)

Expected Soon

Documents of the Historic International Conference of Communist and Workers' Parties

The documents of the historic conference contains the following.

1. Declaration of the International Conference of Communist and Workers' Parties
2. Resolution on the observence of the Centenary of Lenin's Birth.
3. Resolution of solidarity and support for the struggle of the Vietnamese people.
4. Resolution on organising a joint front and international rally against imperialism.

Price: Rs. 0-50

Book Your Orders Now

NOW AVAILABLE

For Greater Unity of Communists, For a Fres Upsurge of Anti-imperialist Struggle

Speech by L. I. Brezhnev at the International Conference of Communist and Workers' Parties

pp 56 **Price: Rs. 0-20**

Postage extra : Order with

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road Centre, VIJAYAWADA-2.
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar - HYDERABAD

ADMARK

నెల్లూరులో శ్రీ చంద్ర రాజేశ్వరరావు ప్రసంగం

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నెల్లూరు పువ్వుల కాల్వగట్టు మైదానంలో ఆగస్టు 2 వ తేదీన బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ యం. శంకరయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉపన్యసిస్తూ యీ నాడు దేశ రాజకీయ పరిస్థితులు ఎంత వడివడిగా పరుగిడుతున్నాయో వివరించారు.

1767 జనరల్ ఎన్నికల పిమ్మట 1968 లో జరిగిన మధ్యంతర ఎన్నికల పిమ్మట కాంగ్రెసులో గల అభివృద్ధి నిరోధకులు అభ్యుదయ కాముకులు రోజు రోజుకూ యెలా ఒకరికొకరు దూరమవుతూవచ్చారో వివరించి ఇటీవల బెంగుళూరులో జరిగిన సమావేశంలో యెలా రెండుగా వారు స్పష్టంగా చీలిపోయింది వివరించారు.

మురార్జీ దేశాయి, పాటిల్, అతుల్య ఘోష్, నిజలింగప్ప మొదలగువారు శ్రీమతి ఇందిరాగాంధీని ప్రధానిగా తొలగించాలని కుట్రపన్నిన తీరు. ఎవరెవరికి యేయే పదవులు దక్కులు పన్నాలో కూడ నిర్ణయించుకున్నారనీ-అయితే ఇందిరాగాంధి యీ కుట్రను ఎనికట్టి బెంగుళూరు ఏ. ఐ. సి. సి కి నోటు వ్రాసి పంపడం, మురార్జీని తీసివెయ్యడం, బ్యాంకులను జాతీయంచేయడం మొదలగు చర్యలద్వారా దేశ రాజకీయాలలో గణనీయమైన మార్పు తీసుకువాగల్గిందనీ. యీ పరిస్థితులలో జరుగు అధ్యక్ష ఎన్నికలకు చాలా రాజకీయ ప్రాముఖ్యత కలదనీ చెప్పారు.

బ్యాంకులను జాతీయంచేస్తున్న విషయమై శ్రీ నీలం సంజీవరెడ్డి ఇంతవరకు పల్లెత్తు మాట్లాడకపోవడమే తన గ్రూపు రాజకీయాలెలా వున్నదీ అర్థమవుతున్నదనీ. యీ సమయంలో అభివృద్ధినిరోధక మితవాదగ్రూపుకు చెందిన సంజీవరెడ్డిని ఓడించవలసిన అవసరమున్నదనీ అందుకు ప్రజాకూటమి ప్రదర్శనలు సభలద్వారా అటువంటి రాజకీయవాతావరణాన్ని కలుగజేయవలసిన అవసరమున్నదనీ వుద్బోధించారు.

పిమ్మట ఇటీవల యం. బి. బి టీ. కార్మికులసమ్మె సందర్భంలో యజమాను లవలంబించిన వైఖరిని పోలీసులు అనుసరించిన విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఆగస్టు 16 వ తేదీనుండి మరలా ప్రారంభం కానున్న ఆ సమ్మెకు ప్రజలందరు పూర్తి సహకారా మివ్వాలని జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వి. రామకోటయ్య కోరారు. అధ్యక్షుని వందనసమర్పణతో సభముగిసింది.

కమ్యూనిస్టు పార్టీ జనరల్‌బాడీ సమావేశం

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ జనరలుబాడీ సమావేశం నెల్లూరు టవునుహాలులో ఆగస్టు 2వ తేదీన జరిగింది. పార్టీ సభ్యులు సానుభూతి పరులు దాదాపు 400 మంది హాజరైన యీ సమావేశమునకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ జి. ఏ. పద్మనాభయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ప్రస్తుతం మన రాజకీయ పరిస్థితుల మీద, మన దేశరాజకీయ పరిస్థితులకుపూర్తిగా అనుగుణ్యంగా వున్నట్లు రోజు రోజుకూ రుజువవుతున్న కమ్యూనిస్టు పార్టీ రాజకీయ తీర్మానంగూర్చి. ఇటీవల మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభనుగూర్చి మూడు గంటలు సుదీర్ఘంగా వివరించారు.

శ్రీ జోసెఫ్ మృతికి సంతాపం

చల్లపల్లి, ఆగస్టు 6

గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక ఉద్యమ నాయకుడు శ్రీ గొరికెపూడి జోసెఫ్ మృతికి దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేసింది.

మాలెంపాటి భాస్కరరావు సంతాపం

శ్రీ గొరికెపూడి అస్తమయం పార్టీకి తీరని ఆశనిపాతం కల్గించిందని తెలియజేస్తూ దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి సంతాపాన్ని వెలిబుచ్చారు.

ఆయన కల్మషం, కపటం, ఆడంబరత్వం ఎరుగక, తన పేదవర్గాన్ని మనసారా ప్రేమించిన వ్యక్తియనుచు శ్రీ భాస్కరరావు పేర్కొన్నారు.

సిండికేట్ పోరాట కండూతి



బ్యాంకుల జాతీయకరణ గురించి పాటిల్ వ్యాఖ్యలకు ప్రధాని ఇందిరాగాంధి అభ్యంతరం చెప్పారని వార్త. — By Agreement With Sankars weekly

టాక్సు ఎగవేస్తున్న భీమవరం మిల్లర్లు

సేల్సు టాక్సు అధికారుల ఉదాసీనత

భీమవరం, ఆగస్టు 7

భీమవరంలో ధాన్యం, బియ్యం వర్తకులు, పర్మిట్లు లేకుండా, దొంగ బిల్లులద్వారా సేల్సుటాక్సు అధికారులకు పన్నులు ఎగనామంపెడుతూ ధరలను తమ ఇష్టం వచ్చినట్లుగా పెంచివేసి అమ్ముతున్నారు. సేల్సుటాక్సు అధికారులు దొంగ వ్యాపారంచేసే వర్తకుల జోలికి వెళ్ళుటకు ఉత్సాహం కనపర్చుట లేదు.

కేసులు పట్టుకోకుండా ఉండేందుకుగాను సేల్సుటాక్సు అధికారికి ఇచ్చట మిల్లర్లు, నెంబరుదార్లు కలసి 38 వేల రూపాయలు వసూలుచేసి ఇచ్చినారని ప్రజలు బహిరంగంగా చెప్పుకొంటున్నారు.

ధాన్యం, బియ్యం వర్తకులచే ప్రభుత్వానికి కట్టవలసిన లక్షలాది రూపాయల పన్నులను కట్టకుండా దొంగ లెక్కలు ద్వారా తప్పించుకుంటున్నారని గూడా తెలుస్తున్నది. కొన్ని మిల్లులలో ధాన్యం లెక్కలలో జమ వ్రాయడం కానీ, వ్రాసిన దానికి పన్ను కట్టడం గానీ, కట్టినా పర్మిట్లు లేకుండా, బిల్లులు లేకుండా, లేబిల్లు లేకుండా ఇతర ప్రాంతాలకు దొంగరవాణా పెద్ద ఎత్తున జరుగుతూ ఉండటంతో భీమవరం పట్టణంలో ధరలు విపరీతంగా రోజు రోజుకి పెరిగిపోతున్నాయి.

ప్రత్యేక విభాగం సేల్సుటాక్సు అధికారులు తనిఖీకోసం వచ్చినా వారుగూడా మిల్లులను కొట్లను తనిఖీ చేయకుండా ప్రతిమిల్లువద్ద నుండి మామూళ్ళు వసూలు చేసుకొని కేసులు బుక్ చేయకుండా వెళ్ళుతున్నారని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు.

ఒక సందర్భంలో ఆహార కార్పొరేషన్ వారు మిల్లర్లను, తడిసినధాన్యంకొని, ఆడి, సరకుచేసి ఉప్పుడుబియ్యంగా తయారుచేసి ఇస్తే, ప్రభుత్వ రేటుపై రవాణాచార్జీలు, ఆడింపును చార్జీలు కాక బస్తాకి ఒక రూపాయి అదనంగా లాభం యిచ్చి కొంటామని చెప్పియున్నప్పటికీ ఇచ్చట గల మిల్లర్లు మీరే ఆడుకోండి. తమ మిల్లులో ఆడమని సమాధానం ఇచ్చినట్లుగా ప్రజలు చెప్పుకొన్నారు.

జిల్లా కలెక్టర్లయొక్క విజయవాడ సమావేశం ముగియకుండానే కొందరు మిల్లర్లు తడిసిన ధాన్యాన్ని కొన్నట్లుగా (కొనకపోయినా) దొంగ ఎకౌంట్లు సృష్టించి ఒక్కొక్క సంతకానికి (అసిస్టెంటు గ్రైన్ పర్చేజింగ్ ఆఫీసర్‌కి) ఎ. జి. పి. ఓ. కి వంద రూపాయలు చొప్పున చెల్లించుకొన్నారని బహిరంగంగా వినపడుతూంది.

క్రితం సంవత్సరం భీమవరంలో10లక్షలు దాకా పన్ను వసూలు కావలసింది. 4 లక్షల చిల్లర మాత్రమే వసూలు అయింది.

అదనంగా 10 వ క్లాసు సెక్షన్లు: తిరుపతిలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

తిరుపతి, ఆగస్టు 7

తిరుపతి పురపాలకసంఘ అత్యవసర సమావేశం 4 వ తేదీసాయంత్రం జరిగినది. శ్రీ పి. యస్. గురవారెడ్డి అధ్యక్షత వహించారు.

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ యస్ రామానుజులు క్రింది తీర్మానం ప్రతిపాదించారు.

'తిరుపతిలోని పాఠశాలలందు 10 వ క్లాసు పరీక్షలందు చాల మంది విద్యార్థులు తప్పిపోయినారు. అందువలన పురపాలక సంఘ రెండు హైస్కూళ్ళలో 10 వ క్లాసుకు అదనపు సెక్షన్ హైస్కూళ్ళలో ప్రారంభించి తప్పిపోయిన విద్యార్థులు మరల స్కూళ్ళ క్లాసులలోనే తమ చదువు సాగించే అవకాశం కల్పించవలయును. ఇందుకు డి. ఇ. ఓ. మంజూరుకు నిరీక్షిస్తూ సెక్షన్లు ప్రారంభించవలయును."

ఈ తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించబడినది. శ్రీ రామానుజులుగారిచే ప్రతిపాదించబడిన - రెండు హైస్కూళ్ళలో ఒక స్కూలును జూనియర్ కళాశాలగా నిర్వహించుటకు ప్రభుత్వాన్ని అనుమతి కోరవలసినదను తీర్మానంకూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.

సబ్‌ఇనస్పెక్టర్ మోటారు సైకిల్ ఢీకొని ఒకరు మృతి

ఒంగోలులో

ఒంగోలు, ఆగస్టు 6

ఒంగోలులో తాలూకా పోలీసుస్టేషన్‌వద్ద రోడ్డు ప్రక్కన తీవ్రమైన గాయాలతో శ్రీ నరసింహారావు అను వ్యక్తి గతనెల 7 వ తేదీ రాత్రి 8-9 గంటలమధ్య పడివుండగా, ఆసుపత్రికి చేర్చిన తర్వాత మరణించాడు. తాలూకా పోలీసుస్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సైకిల్‌మోటారు గుద్దగా ఆ వ్యక్తికి తీవ్రగాయాలు తగిలినట్లు ఇక్కడ వదంతిగా వుంది.

గత నెల 7 వ తారీఖు రాత్రి 8-9గంటల మధ్య పోలీసు స్టేషన్‌వద్ద రోడ్డు ప్రక్కన శ్రీ నరసింహారావు పడివుండగా ఎవరోయూని డాక్టర్ బి. వి. యస్. నారాయణ ఆసుపత్రికి తీసుకెళ్ళారట.ఏదో ప్రమాదంలో గాయాలు తగిలాయి. కాబట్టి గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకెళ్ళమని ఆయన చెప్పారట.

కాని వారు శ్రీ నరసింహారావును ఆసుపత్రికి తీసుకెళ్ళకుండా - పశువుల ఆసుపత్రి కాంపౌండు గోడవద్ద పడవేసివెళ్ళారు.

కానేపటికి జనం మూగారు, తురువ గాయపడివున్న నరసింహారావును ఆయన యింటికి రిక్షా ఎక్కించి పంపారు. అప్పటనుండి నరసింహారావును అతని బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

అప్పటికే రక్తమంతా పోయినందున నరసింహారావు స్పృహ కోల్పోయి ఏమీ చెప్పలేకపోయారు. డాక్టరు కట్టుగట్టివెళ్లారు. కానేపటికి నరసింహారావు మరణించారు.

డాక్టరుగారి మెమోమీద రాత్రి ఒంటి గంటకు టౌన్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ వచ్చి వెళ్ళారు. మరురోజు సబ్ ఇన్‌స్పెక్టర్ రావడం.పోస్టుమార్టం తర్వాత ఖననం జరిగింది.

ఈ దుర్మరణం గురించి ఒంగోలు పట్టణంలో పెద్ద సంచలనం ఏర్పడింది.

ఆరోజు శ్రీనరసింహారావు ఇంటినుండి వస్తుండగా ఒంగోలుతాలూకా పోలీ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రామానుజం మోటారు సైకిల్‌మీద వేగంతో వస్తూవుండి శ్రీ నరసింహారావు మీదగాపోనిచ్చినట్లూ, వెంటనే సబ్ ఇన్‌స్పెక్టర్ స్టేషన్‌లోవున్న కానిస్టేబుల్సును ముగ్గురిని హమీద్ అనేవారితో సహా పంపి. ప్రక్కనేవున్న రెడ్‌క్రాస్ బిల్డింగ్ వాచ్‌మెన్ అక్కులును పిలిచి దారినపోతున్న దానియేల్ అనేవానినికూడా ఎక్కించి ప్రాణాలుపోతే ఎక్కడైనా పారేయమని లేదా ఆసుపత్రికి తీసుకెళ్ళమని చెప్పి పంపారని వదంతిగా వుంది.

వారు శ్రీ నరసింహారావును రామనగర్ ప్రాంతం తీసుకుపోయినట్లు-ఇంకా ప్రాణాలు వున్నందున అక్కడనుండి మరలా డాక్టర్ బి. వి. యస్. నారాయణ ఆసుపత్రికి తీసుకు వచ్చినట్లు తెలుస్తూంది.

డాక్టర్ నారాయణ బయట నిలబడివున్నవారి కెవరినిఅడుగగా కానిస్టేబుల్సు తప్పుకున్నట్లు. తర్వాత అక్కులు రిక్షా డ్రైవర్ పశువుల ఆసుపత్రివద్ద నరసింహారావును పడవేసి వెళ్ళినట్లుకూడా తెలుస్తూంది.

ఇది జరిగిన తర్వాత రెండు రోజులు సబ్‌ఇన్‌స్పెక్టర్ రామానుజం ఒంగోలులో లేకుండా పోవడంకూడా తీవ్రవదంతికి బలం చేకూర్చుతూవుంది. అంతేగాక అతను ఎప్పుడుగాని మోటారు సైకిల్‌పై వేగంగాపోవడం కూడా అందరికీ తెలిసిందే.

ఈ కేసు తనపైనుండి తప్పించవలయునని విధివిధానాలు లేకుండా సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రయత్నిస్తున్నాడు.

బోగోలు హరిజనులకు ఇళ్ళస్థలాలమంజూరు

కావలి, ఆగస్టు 7

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, బోగోలు గ్రామంలో సర్వే నెం. 231/1. 241/1 నివసించు హరిజన, క్రైస్తవ, ముస్లిము కుటుంబీకులు ఎనిమిమంది సుమారు 5 సంవత్సరముల నుండి ఇండ్లు కట్టుకొని కాపురముంటున్నారు. ఈ భూమి ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు లేవు. రాకపోకలకు యిబ్బందిలేదు. వ్యవసాయ కార్మిక సంఘ నాయకత్వాన పై పేదలకు ఇండ్లు వేయించుట జరిగింది. బోగోలు గ్రామపంచాయతీ వారు కూడా తమకేలాంటి ఇబ్బంది లేదని పట్టాలకు యివ్వవచ్చునని తీర్మానించి ఆ తీర్మానమును, జిల్లా తాలూకా రివెన్యూ అధికారులకు పంపారు.

శాసన సభ్యులు ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య జిల్లా తాలూకాఅధికారుల దృష్టికితెస్తూ వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

వీటన్నింటి ఫలితంగా, తహసీల్దారు, కావలి రివెన్యూ డివిజనలు ఆఫీసరు, బోగోలుఫిర్కా రివెన్యూ యినస్పెక్టరు, జిల్లా రివెన్యూ ఆఫీసరుగార్లు ఫైనలుగా స్వయంగా వచ్చి తనిఖీచేశారు. పై సర్వే నెంబరులలోని భూమిని పోరంబోకును అనాధీనంగా మార్చి కుటుంబీకులకు జిల్లా రివెన్యూ ఆఫీసరు శ్రీ చంద్రమౌళి జూలై 27 వ తేదీ కావలిలో పట్టాలిచ్చారు.

రేడియో

శనివారం ఆగస్టు 9

శక 1891 ★ శ్రావణ 18

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్: 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ - దేశభక్తి గేయం; 7.30 పాలవెల్లి: 8.00 హిం. వా: 8.15 ఆం వా: 8.30 షేక్ మదీనాసాహెబ్: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వాద్య బృందం: 1.30 ఆం. వా: 1.40 పసిడి పంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.30 షేక్ మదీనాసాహెబ్: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 సంప్రదాయ సంగీతము 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 కల్పలత; 7.00 తె. వా: 7.15 పంటసీమలు: 7.45 'వందరూపాయల నోటు'- నాటిక; 8.00 'నే నర్థం చేసుకొన్న గాంధీజీ' - పరిచయ కార్యక్రమము: 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 ప్రాదేశిక్ సుగం సంగీత్: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 సమస్యా పూరణం: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము: 11.00 ఆం. వా: 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం : 6.30 వందేమాతరం: 6.35 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 గానసుధ: 7.45 సంకీర్తనం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వి. వలె; 9 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 టి. యస్. రంగనాయకి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, మీరు కోరిన పాటలు: 2.30 బాలానందం: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.55 ప్రసార విశేషాలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు: 6.15 ఉర్దూలో కార్యక్రమం: (హైద్రాబాద్, కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు, 6.30 గ్రామసీమలు: 7.00 తె: వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రసీమ: 7.45 వందరూపాయల నోటు నాటిక: 8.00 మందా బలరామశర్మ- వేణువు: 8.45 హిం. వా: (కడప - విశాఖపట్టణాలు మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 సమస్యా పూరణం: 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11 00 ఆం. వా: 11.05 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.55 నుండి రాత్రి 10.... వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైద్రాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం : 6.30 వందేమాతరం: 6.40 ఆం. వా: 6.45 ప్రాదేశిక్ సంగీత్: 7.00 భక్తిగీత్; 7.30 ప్రసార సమాప్తి:

మధ్యాహ్నం : 2.00 చిత్రపట్ సే: 2.10 ఉ. వా: 2 20 కన్నడంలో కార్యక్రమము: 2.45 మరాఠీ కార్యక్రమము: 3.10 ప్రసార సమాప్తి.

రాత్రి : 8.00 హసన్ మొహమద్: కాష్ఠతరంగ్: 8.15 రేడియో వార్తావాహిని: 8.25 హసన్ మొహమద్ : కాష్ఠతరంగ్: 8.45 హిం. వా: 9.00చిత్రపట్ సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 పాశ్చాత్య సంగీతం: 10.30 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ . (1420 కిలో సై.)

ఉదయం : 6.55 వందేమాతరం.మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి: 7.30 రేవతి రత్నస్వామి 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

(211.3 (మీ 1420 కి. సై)

మధ్యాహ్నం : 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 ఆం వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

సాయంత్రం : 5 30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ రౌండప్: 6.30 'రసమయి' - సాహిత్య కార్యక్రమం: 7.00 తె. వా: 7.15 వాద్య సంగీతము - గోటువాద్యం: 7.30 చిత్రగానం; 8.00 గీతమాలిక: 8.15 రేడియో న్యూస్ రీల్: 8.25 పామాలై: 8.45 హిం. వా: 9.00 ఆం.వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 పాశ్చాత్య సంగీతము: 11.00 ఆం. వా: 11.05 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.



సిగరెట్లు త్రాగేవారు అనేక లక్షల మంది తృప్తి చెందడానికి కారణమేమిటి ?

చార్మినార్ రుచియే దీనికి కారణమన్నది విదితమే!

చార్మినార్ సిగరెట్లు త్రాగే (లక్షలకొలది) మేము సిగరెట్లులో ప్రత్యేకతను ఆశిస్తాము. ఆ ప్రత్యేకతయే చార్మినార్ నుంచి మాకు లభించేది—రుచి.

ప్రత్యేక రకమైన పొగాకులను జాగ్రత్తగా పండించి. అనుభవజ్ఞులైన నిపుణులు అతి జాగ్రత్తగా సమ్మిళితం చేసిన పొగాకులతోనే చార్మినార్ సిగరెట్లుకు అంత కమ్మని రుచి వచ్చింది.

ఔను. చార్మినార్‌కు ఆ రుచి వుంది. సంతృప్తి పొందిన లక్షలాది చార్మినార్‌నే త్రాగి ఆనందిస్తారు.

30 పైసలకు 10

చార్మినార్ రుచియే అది ఇండియాలోకెల్లా ఎక్కువగా అమ్ముడు పోయే సిగరెట్టు కావడానికి కారణం.

VSC-C-7 TEL

విశాలాంధ్ర

1969 ఆగస్టు 8 శుక్రవారం

త్యాగాలకు వెనుకాడకండి

గొప్ప లక్ష్యాన్ని చేరటానికి సాగే పథంలో బ్యాంకుల జాతీయకరణ ఒక చిన్న అడుగు మాత్రమే. మనం ఒక దిశగా ప్రయాణం చేయటం ప్రారంభించాం. లక్ష్యం చేరుకోవటానికి యింకా కొన్ని అడుగులు వేస్తాం.

"సిసలైన ప్రజాస్వామ్యంలో నాంది గీతం పలికే ఒక్క చర్య ఇంత కలకలానికి కారణం అయితే, ఇతర చర్యలు తీసుకుంటే ఏమవుతుంది?" తనను అభినందించేందుకు వచ్చిన కార్మికుల నుద్దేశించి ఢిల్లీ బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పిన మాటలు.

ప్రజా స్వామ్యానికి బద్ధ శత్రువులపై తుదికంటా పోరాడమంటూ వారికి విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికే దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు ఎంత కలకలం లేపదీశాయో నిత్యం వార్తలు చూస్తూనే వున్నాం.

పీడిత ప్రజానీకమంతా ప్రజా స్వామ్యాన్ని న్యాయమైన తమ హక్కులను కాపాడుకోదలచిన వారంతా - కదిలి కార్యరంగంలోకి రావలసిన చారిత్రక సమయం వచ్చింది.

దేశవ్యాపితంగా వామపక్ష ప్రజాతంత్రశక్తులు సమీకృతమై కోటాను కోట్ల ప్రజలను కదిలించవలసిన తరుణం.

మన రాష్ట్రంలో ప్రజాతంత్ర శక్తులమధ్య, ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీలోని చీలికలు ప్రజాఉద్యమాలను నీరసపరిచాయి. సామాన్య ప్రజల్లో నిస్పృహ కలిగించాయి.

కాని, గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలు చూస్తుంటే తిరిగి ఆశా రేఖ కనిపిస్తోంది. యాపదాంధ్రలోనూ బంజరు సమస్యపై వ్యవసాయ కార్మికవర్గం సమీకృతమై పోరాటానికి సమాయత్త మౌతున్నట్లు ఉత్సాహకరమైన వార్తలు వస్తున్నాయి. సెప్టెంబరు 10-20 తేదీల మధ్య నిరుద్యోగానికి వ్యతిరేకంగా అన్ని జిల్లాలలోనూ జైత్ర యాత్రలు జరిపి శాసన సభముందు ప్రదర్శనకు యువకులూ విద్యార్థులూ నిర్ణయం తీసుకోవటం సంతోషకరమైన వార్త. ఎనిమిది రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంఘాలు విజయవాడలో సదస్సు జరిపి, తమ మధ్య విభేదాలు విడనాడి తమ హక్కులకై పోరాడేందుకు నిర్ణయం తీసుకున్నారు.

ఈ వార్తలు చూస్తున్న వారెవరికైనా తిరిగి ఆంధ్రదేశంలో ప్రజా ఉద్యమం ఉజ్వలమైన చరిత్ర సృష్టిస్తుందన్న ఆశకలుగుతోంది.

వివిధ వర్గాల జనసామాన్యం సమీకృతమై వెల్లువగా ముందుకు రావలసిన సమయం వచ్చింది. వివిధ రాజకీయ పార్టీల వెనకవున్న కార్యకర్తలు-అభ్యుదయ వాదులు పరిస్థితుల వేగాన్ని గమనించి దీక్షతో తమ శక్తినంతా వినియోగించి దేశ చరిత్రలోని ఈమూల మలుపులో తమ కర్తవ్యాన్ని నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

త్యాగాలకు వెనుకాడకండి !
పీడిత ప్రజానీకాన్ని సమీకరించండి !
పోరాటాలకు సమాయత్తంకండి !
ప్రజాతంత్రశక్తులు సమైక్యంకండి !

బ్యాంకుల జాతీయకరణపై ప్రతీపశక్తుల కుట్రను ఓడించాలి

ఒంగోలు విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్యసమావేశం హెచ్చరిక

ఒంగోలు, ఆగస్టు 6

నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు, పారిశ్రామికీకరణకు అవసరమైన వనరులలో ప్రధానమైన బ్యాంకుల జాతీయకరణకై ప్రభుత్వం తీసుకున్న చర్యను హర్షిస్తూ అనేక సంవత్సరాలుగా విద్యార్థి ఫెడరేషన్, ప్రజాతంత్ర వాదులు సాగిస్తున్న పోరాటం సాధించిన ఈ విజయాన్ని అభివృద్ధి నిరోధకుల కుట్ర నుండి పరిరక్షించుకునేందుకు విద్యార్థిలోకం అప్రమత్తులై వుండాలని ఒంగోలు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో గుంటూరు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ నెల 30 న జరిగిన ఈ సమావేశానికి శ్రీ బి. సత్యనారాయణ అధ్యక్షత వహించగా, శ్రీ యు. ప్రకాశరావు సమావేశ లక్ష్యాన్ని వివరించారు.

భారతదేశంలో నిక్సన్ పర్యటనకు సమావేశం తన నిరసనను వ్యక్తం చేస్తూ వియత్నాంపై ప్రత్యక్ష దురాక్రమణదారైన అమెరికన్ ప్రభుత్వాధినేత నిక్సన్ సాగిస్తున్న కపటశాంతి యాత్రను ఖండించింది.

భువనగిరిలో పాల చిల్లింగు కేంద్రం

నల్లగొండ, ఆగస్టు 6

భువనగిరిలో పాల చిల్లింగు కేంద్రాన్ని ప్రారంభించడానికిగాను భువనగిరి పాల ఉత్పత్తిదారులు నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ గ్రోవరుకు రు. 10 వేల డ్రాఫ్టును సమర్పించారు.

ఈ యేడాది నవంబరు నాటికి రు 1 లక్ష సమకూర్చడానికి ఉత్పత్తిదారులు అంగీకరించారు.

భువనగిరిలో పాల చిల్లింగు కేంద్రాన్ని ఆలేరు, నార్కెట్‌పల్లిలలో రెండు పాల శీతల కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది

ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిఎన్నిక సమస్య

రాజ్యసభలో శ్రీ భూపేష్ ప్రభృతుల విచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించే ముందు కాంగ్రెసుపార్టీ, ప్రతిపక్ష పార్టీలతో సరిగా చర్చలు జరపలేదని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీ సభ్యులు తమ విచారం వ్యక్తపరిచారు.

శ్రీ జి. ఎస్. పథక్‌ను ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా కాంగ్రెసు నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ పదవీబాధ్యతలనుకూడా నిర్వహిస్తారుకనుక, ఈవిషయమై ప్రతిపక్షాలతో కనీసం చర్చించవలసి వుందన్నారు.

రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ప్రతిపక్షాలను ఈ విధంగా ఖాతరు చేయకపోవటం ఇదే మొదటిసారి అన్నారు.

శ్రీ భూపేష్ మాట్లాడుతుండగా ఛైర్మన్ స్థానంలోవున్న శ్రీ ఎం. పి. భార్గవ జోక్యం కల్పించుకుంటూ ప్రధాని కొంత మంది ప్రతిపక్ష నాయకులతో చర్చలుజరిపారన్నారు.

ఇంతలో శ్రీ దయాభాయి పటేల్ లేచి రెండు నిమిషాలు మాట్లాడడం చర్చలు జరపడం కాదన్నారు.

కొంత మంది వ్యక్తులతో చర్చలు జరపడంలో అర్థం లేదన్నారు.

శ్రీ లోకనాథ్ మిశ్రా (స్వతంత్ర) శ్రీ భూపేష్‌గుప్తాను బలపరచారు.

ప్రతిపక్షాల మద్దతుతో ఉపరాష్ట్రపతి పదవికి మరొకవ్యక్తిని నిలబెట్టాలని శ్రీ రాజ్ నారాయణ్ సూచించారు.



వేదికపై ప్రసంగిస్తున్నది-మహాకవి శ్రీశ్రీ. కూర్చున్నవారు: విద్వాన్ విశ్వం. డా॥ బెజవాడ గోపాలరెడ్డి, పిలకా గణపతిశాస్త్రి, దాశరథి, తిరుమలరామచంద్ర,

"చందమామ" పై కవి సమ్మేళనం

మద్రాసు తెలుగు రచయితల ఆధ్వర్యాన; శ్రీ శ్రీ ప్రభృతుల ప్రసంగాలు

మద్రాసు, ఆగస్టు 7

చరిత్రలో చంద్రయుగం ఆరంభమయింది మానవుడు తొలిసారిగా చంద్రగోళంపై దిగాడు. ఈ సంఘటన ప్రపంచంలో మేధావుల మొదలు సామాన్యులదాకా అందరినీ కదిలించివేసింది.

చందమామ అనగానే కవులు, కావ్యాలు జ్ఞాపకం వస్తాయి ప్రపంచ సాహిత్యమంతా చంద్రమయం. తెలుగు వరకే తీసుకున్నా చంద్రోదయ వర్ణనమో, చంద్రోపాలంభనమో లేని కావ్యం కనిపించదు. ఆతరువాత నవ్యకవిత్వం అనే దానిలోకూడా నెల,వెన్నెల ఎక్కడబడితే అక్కడ తొంగిచూస్తూంటాయి. మరి ఈ నూతన సంఘటన తరువాత ఇప్పుడు కవులు ఏమనుకుంటున్నారు?

ఆగస్టు 3 వ తేదీ సాయంకాలం మదరాసు తెలుగు రచయితల సమితి 'రచన' ఆధ్వర్యాన జరిగిన కవి సమ్మేళనంలో పైప్రశ్నకు పలువురు ప్రముఖ కవులు రకరకాల జవాబులు వినిపించారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి "ఇది చందమామ కవి సమ్మేళనం. మానవ మేధ నేటిదాక అందుకున్న పరాకాష్ట ఈ సంఘటన. (మానవుని చంద్రమండల అవతరణం), ఈ అపూర్వ సంఘటనపై మనం ఎట్లా రకరకాల భావాలు వెలిబుచ్చుతున్నామో అట్లానే ఆ చంద్రుడు కూడ ఈ మానవ స్పర్శతో పులకితుడై ఆనందిస్తున్నాడేమో! శిలారూపంలో అహల్యలాగా ఎంతకాలంనుంచి ఆయన ఈ మానవ స్పర్శకోసం తపిస్తున్నాడో!" అని వచన కవిత్వం చెప్పారు.

"ఆరిపోయిన అగ్నిశిఖా!
ఆణిముత్యపు గాజుపోరలా!
రంగురంగుల రాళ్ల దూళా!
చంద్రుడంటే లోహపీసా!" అని

ప్రశ్నించుకొని "చంద్రుడంటే మట్టికాదోయ్ చంద్రుడంటే విజయమోయ్" అన్నారు ఆరుద్ర.

"చిన్నారి జాబిలి నీవు, చిరువెన్నెల కొగిలి నీవు" అని అంటూనే," ఇన్నాళ్లూ చిక్కని వాడా, ఎంతెంతో చక్కనివాడా, ఈనాటికి ఈ మానవునికి చేజిక్కినవాడా," అని చంద్రుని దుమ్ముదులిపాడు దాశరథి.

చంద్ర మండలంలో అడుగు పెట్టటంతోనే మనిషిపని అయిపోలేదని, "భూమిమీద తొలిసారి శాంతి అడుగుమోపిన సుదినం ఇదని వెన్నెల లిపితో వ్రాసిపెట్టి వెళ్ళే సమయంవస్తే అదే మానవుడా అఖండ విజయం" అన్నారు ఆత్రేయ.

"అవతరతు యోవాకోవా
కౌముదీపతి మండలే,
నిఖిలతుతలంతైనైః
యంత్రైరకుంఠిత శక్తిభిః
హరిణ కిరణః ఛాయం
సంపుల్ల మల్లిక తల్లికా
పరిహాస కరాన్ జ్యోత్స్నా
పూరాన్ న వారయితే ఖిచి"_

చంద్రమండలంలో ఎవరు దిగితేనేమి? ఏ యంత్రాలు తవ్వితేనేమి? సాయంకాలం పూచినమల్లెపూవుల వెన్నెలకురవకపోతుందా? దాన్ని ఆపేదెవరు? అంటూ తిరుమల రామచంద్ర సంస్కృత శ్లోకాలలో మన పూర్వీకులు జ్యోతిర్గణనతో చెప్పిన విషయాలను వివరించారు,

ఈ సంఘటనకు ప్రత్యక్ష సంబంధం లేకున్నా చందమామను గురించిన ఒకసానెట్ వినిపించారు పిలకా గణపతి శాస్త్రి.

అసలు అంతరిక్షాంత రంగంలోకి మానవుడు చొచ్చుకొని పోవటం ఆరంభం కాకముందే వ్రాసిన,(క్రాంతిదర్శి కవి.శనుకనేమో మానవుడు త్వరలోనే నీ దగ్గరకు రానున్నాడు నీవు స్వాగతంఇవ్వటానికి సిద్ధంగా వున్నావా అని చంద్రుణ్ణినిలవేసి అడిగిన తమ పద్యాన్ని మనోరంజకంగా చదివారు శ్రీ శ్రీ.

"చందమామ మీదికెవరో అందలమెక్కి వెళ్ళితేమాత్రం...నా ఎదలో మెదిలే తలపులు నా ఎముకలలో ఇంకినఊహలు మాయమై పోవాలా? మట్టిపాలుకావాలా" అని ప్రశ్నించుకొని చందమామలో ఏమున్నదన్నది నాకు ముఖ్యంకాదు. నా చందమామ నాలో ఏ భావ ప్రకంపనం కల్పిస్తుం దన్నది ముఖ్యం.

ఎందుకోనూ నేను చూచేది బాహ్యస్తుల గుండెగుబగుబ. ఎందుకోసూ నేను వినేది అట్టుగున పరచిన బండలగుండె నిగనిగ అందం చందమామ, ఆ వాదీయులకింత ఆశ్వాసం కల్పిస్తున్నంతదాకా అది నాకు సేవ్యం, సంసేవ్యం" అన్నారు విద్వాన్ విశ్వం.

ఈ ప్రత్యేక కవి సమ్మేళనానికి అహూతులైన డాక్టర్ గోపాలరెడ్డి మదరాసులో ఇంచుమించు తెలుగువారు సమావిష్టులైన సభను చూడటం ఇటీవల ఇదే మొదటిసారి అని ప్రశంసిస్తూ 'రచన'కృషిని అభినందించారు.

కార్యక్రమంలో లేకపోయినా కవి సమ్మేళనంతో ప్రభావితురాలైన శ్రీమతి హేమలత ఆంజనేయులు అప్పటికప్పుడు హిందీలో తాము కూర్చిన గేయాన్ని శ్రావ్యంగా వినిపించారు.

పి బి శ్రీనివాస్ ఉర్దూలోనూ ఆంగ్లంలోనూ చందమామను గురించి వ్రాసిన గేయాలను తమ సహజశ్రావ్య గంభీర స్వరంతో పఠించారు.

ఈ చందమామ కవి సమ్మేళనం 'రచన' కన్వీనరు బి ఎస్. ఆర్. కృష్ణ స్వాగత వచనాలతో ఆరంభమైంది. చంద్రుడు రాను పోను దాదాపు 5 లక్షల మైళ్ళ దూరంలో ఉన్నప్పటికీ నేడు 5 రోజుల ప్రయాణంలో భూమికి మరీ సన్నిహితుడయాడని. ఇప్పటికీ కవులు చందమామను గురించి మునుపటిలాగే భావిస్తారా, ఊహిస్తారా తెలుసుకొనటం కోసమే ఈ సమ్మేళనం ఏర్పరచామన్నారు.

కుమారి విజయమూర్తి జ్యోతిర్మయి ప్రార్థనతో సమ్మేళనం ప్రారంభమైంది. విద్వాన్ విశ్వం అధ్యక్షత వహించారు. డా॥ గోపాలరెడ్డి ఉపసంహార వాక్యాలతో కవి సమ్మేళనం సమాప్తమయింది

సంజీవరెడ్డి గెలిస్తే కార్మికులకు నష్టం

శ్రీ గిరి గెలుపుకు కృషి చేయాలని తిరుపతి సభలో శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ప్రసంగం

తిరుపతి, ఆగస్టు 7

రాష్ట్రపతి ఎన్నికల్లో సంజీవరెడ్డి గెలిస్తే కార్మికవర్గానికి విపరీత నష్టం కలుగుతుంది. కార్మికవర్గానికి గిరి ఆప్తమిత్రుడు. వెనుక బ్యాంకు ఉద్యోగులకు అప్పటి ఆర్థికమంత్రి దేశముఖ్ అన్యాయం చేస్తుంటే శ్రీ గిరి మంత్రిపదవికి రాజీనామా యిచ్చాడు. కాన కార్మికవర్గం సంజీవరెడ్డి ఓటమికి కృషి చేయాల్సివుందని ఇచ్చట వెంకటాచలపతి మిల్లు వర్కర్సు యూనియన్ ఏర్పర్చిన బహిరంగసభలో శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ పేర్కొన్నారు.

శ్రీ వెంకటాచలపతి మిల్లు వర్కర్సు యూనియన్ అధ్వర్యాన 4వ తేదీ సాయంత్రం తిరుపతి కొత్తకోనేటి కట్టమీద గొప్ప బహిరంగసభ జరిగినది. యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభానికి ముందు యూనియన్ వార్షికోత్సవ వేదికనుంచి ఎర్రజెండాలతో యూనియన్ నినాదాలతో పెద్ద ఊరేగింపు పట్టణ ప్రధాన వీధులన్నీ తిరిగినది. ఈ ఊరేగింపునందు విగ్ యిండియా కార్మికులుకూడ పాల్గొన్నారు.

కార్మికోద్యమ నాయకులైన శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ, శ్రీ కె. ఆర్. సుందరం, శ్రీ వి. గంగాధరరావు, శ్రీ జి శివయ్యగార్లను అధ్యక్షులు సభికులకు పరిచయం చేసిన అనంతరము శ్రీ జోశ్యభట్ల ప్రసంగించారు.

నేడు కాంగ్రెసు పార్టీ గందరగోళ పరిస్థితిలో పడింది. శ్రీమతి ఇందిరా గాంధి వారి పాట్ల ఆవేశానుసారమే 14 బ్యాంకులను జాతీయం చేసినది. ఈ చర్య కాంగ్రెసులో వున్న దుష్టకూటమికి, కోటీశ్వరులకు కంటగింపుగా వున్నది. కార్మిక వర్గం ఎన్నో ఏండ్లనుంచి కోరుతున్న బ్యాంకుల జాతీయమే ఆమె చేసిన పని. ఈ చర్య వలన కోటీశ్వర్లు పెద్ద బ్యాంకులలో వున్న ధనాన్ని యిప్పటివలె తమ యిష్టం వచ్చినట్లు వాడుకోడానికి వీలుండదు రైతులు, మధ్య తరగతి వుద్యోగులు వగైరాలకు ఆ ధనం నుంచి అప్పులు తీసుకునే సౌకర్యం ఇకముందు కలుగుతుంది.

రాష్ట్రపతి ఎన్నిక అనంతరం ప్రధానిని దింపివేసి మురార్జీని ప్రధానిని చేయడానికి పథకం వేసుకున్నారు. అయితేఅది మురార్జీని ప్రధానిగాపుంచి అనంతరం చావన్‌కు ఆ పదవి అప్పగిస్తామని అతనికి ఆశ చూపించారు. అతనిని తమవైపు త్రిప్పుకున్నారు. ఈ దుష్టకూటమి కుట్రను సాగనిస్తే దేశం నూరు సంవత్సరాలు వెనక్కు పోతుంది. దేశ ప్రజలకు కార్మికవర్గానికి విపరీత నష్టం.

ఈ కుట్రను ఓడించాలంటే రాష్ట్రపతి ఎన్నికలలో సంజీవరెడ్డిని ఓడించాలి.

అనంతరం తమిళనాడు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ సుందరం తమిళంలో ఉపన్యసిస్తూ దక్షిణాదినాటుకోటచెట్లు కోయంబత్తూరు వగైరా కేంద్రాలలో కార్మిక వర్గాన్ని పీడిస్తున్న విధానాన్ని వివరించారు. తమిళదేశంలో కార్మికుల రక్తాన్ని పీల్చిన మిల్లు యజమానులు వారి ఆటలు అక్కడ ఇక సాగక ఆంధ్రప్రదేశ్‌కు వలస వస్తున్నట్లు చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ జి. శివయ్య దైర్యోపేతమైన శ్రీమతి ఇందిరాగాంధి చర్యను సమర్థిస్తూ, మాట్లాడారు. శ్రీమతి ఇందిర ప్రభుత్వాన్ని పడగొట్టటానికి స్వదేశీ కోటీశ్వరులతోపాటు అమెరికావాడుకూడా కుట్ర పన్నుతున్నట్లు చెప్పారు. భారతదేశానికి ఆర్థిక సహాకారం, రానున్న ఎన్నికలవరకు చేయలేక పోవచ్చునని సూచన ప్రాయముగా చెప్పిన ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటన, అభివృద్ధి నిరోధకులకు వూతకరిస్తుందని శ్రీ శివయ్య చెప్పారు.

హేమలతా టెక్స్‌టైల్సు వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. గంగాధరరావు వివిధ ప్రాంతాల ప్రజలు తిరుపతి దేవునివద్ద తమ పాపాలు పోగొట్టుకోడానికి కానుకలు అర్పిస్తుండగా శ్రీ వెంకటాచలపతి మిల్లు మేనేజిమెంటు వారు వందలాది కార్మికుల కడుపు మాడ్చుతూ పాపం సంపాయించుకుంటున్నారు అన్నారు.

అనంతరం అధ్యక్షులు మహాసభలో ఆమోదించిన తీర్మానములను వివరించారు.

14 బ్యాంకులను జాతీయంచేసిన శ్రీమతి ఇందిరాగాంధి చర్యను అభినందిస్తూ ప్రతిపాదించబడిన తీర్మానం కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించబడినది.

పెద్దాపురం సమితి వార్తలు

ఖరీఫ్ పంట కాలంలో అభివృద్ధికర వరి వంగడాలు

పెద్దాపురం, ఆగస్టు 5

పెద్దాపురం పంచాయతీ సమితి లోని గ్రామాలన్నింటిలోను 1969-70 ఖరీఫ్ పంట కాలంలో అభివృద్ధి వరి వంగడములైన ఐ. ఆర్.-8 పద్మ, హంస, జయ మొదలగు విత్తనములను విరివిగా వాడి సమితిలో మున్నెన్నడూ లేనంత రికార్డును స్థాపించారు. యీ విషయంలో గ్రామాలలోని అనధికారులు, రైతులు సహకరించి నందులకు పెద్దాపురం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ యం. హెచ్. డేనియల్ తమ కృతజ్ఞత తెలియచేశారు.

తుఫాను బాధితులకు విరాళాలు

పెద్దాపురం పంచాయతీ సమితి అధ్యక్షులు సమితిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు 325 రూపాయలను ఆంధ్రప్రదేశ్‌లోని వరద బాధితులకు విరాళంగా పంపించారు.

దొంగలకు పెద్దాపురం మేజిస్ట్రేట్ శిక్షలు

కిర్లంపూడి గ్రామస్థులు బుద్ధ పనమయ్యకు మిరోవ్వ కికి దొంగిలించారన్న నేరానికి ఒక్కొక్కరికి వారం శిక్షవిధిస్తూ, పెద్దాపురం ఫస్టుక్లాసు బెంచిమేజిస్ట్రేటు తీర్పిచ్చారు.

దొంగతనాలు చేసిన నేరంపై తిరుపతి గ్రామానికి చెందిన వల్లి అనే ఆమెకు వారం రోజులు, కొత్తాపులపల్లి గ్రామవాసి పాలపర్తి సూరరాజుకు 15 రోజులు, సామర్లకోట నివాసి కండికట్ల కాటమరాజుకు వారం రోజులు, రావి అదినారాయణకు 2 నెలలు శిక్షలు విధించారు.

పెద్దాపురంలో రిక్షాటైర్ల బ్లాక్ మార్కెట్

పెద్దాపురంలో సుమారు 6, 7 మాసాలుగా రిక్షాటైర్ల కోటాసాపడంలేదు. ఒక డీలరుకు మాత్రం 4 నెలలకొకసారి 50 టైర్లువచ్చాయి. మరొకడీలరుకు 6, 7 నెలలనుండిరాలేదు.

డన్‌లప్ రిక్షాటైరు కంట్రోలు రేటు రు. 8-0 వుండగా బ్లాక్‌లో రు. 26. సైకిల్‌టైరు సీలింగురేటు రు. 5-90వుండగా రు. 10 అమ్ముతున్నారు.

రిక్షా వర్కర్లు ఈ ధరలతో టైర్లు కొనలేక కొందరు రిక్షాలే అమ్ముకుంటున్నారు. కనుక జిల్లా కలెక్టర్ వెంటనేకల్పజేసుకొని సరిపోయేటట్లు అందించే ఏర్పాటు చేయాలని రిక్షా వర్కర్లు కోరుతున్నారు.

కౌన్సిలర్ల పదవులకు రాజీనామా లిచ్చిన ఉగ్రవాదుల ఉపసంహరణ

ఎన్నికలపై లోకానికి నమ్మకం లేదంట. పెద్దాపురంలో గత మూడు నెలల క్రిందట ఉగ్రవాదపార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు తమ పదవులకు రాజీనామాలిస్తున్నామని కరపత్రం వేశారు.

ఈ విప్లవ పరిణామం నిజమని నమ్మిన వారికి ఆశాభంగం కలుగజేస్తూ కౌన్సిలర్ శ్రీ మానెం బస్వరాజు "నేను రాజీనామా చేయలేదని"కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించాడని ఆయనను పార్టీ నుండి తొలగించామని ఉగ్రవాద పార్టీవారు కరపత్రం వేశారు.

మరొక నెల తర్వాత శ్రీ రంగాల సత్యనారాయణ కూడా కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు ఆ తర్వాత సత్యనారాయణను కూడా పార్టీనుండి తొలగించామని బహిరంగంగా బోర్డుపెట్టారు. ఆ తర్వాత చివరకు ఆ పార్టీ కార్యదర్శి శ్రీ ముప్పన వీర్రాజు కూడా జూలై 31 వతేదీన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. ఈ విధంగా తమ రాజీనామాలు ఉపసంహరించుకోవటంపై ప్రజలు విస్తుపోయారు.

రాయభూపాల పట్నంలో రేడియో గోష్టి

పెద్దాపురం పంచాయతీ సమితిలోని రాయభూపాల పట్నం గ్రామంలో గ్రామస్తుల రేడియో గోష్టి జూలై 29 వ తేదీన ప్రారంభింపబడింది.

ఆ సందర్భంగా జరిగిన బహిరంగ సమావేశానికి గ్రామ పంచాయతీ జనసంబంధ శాఖాధికారి శ్రీ చర్ల రామచంద్రరావు రేడియో గోష్టి వలన ప్రయోజనాలను వివరించారు.

హరిజన దినోత్సవం

పెద్దాపురం పంచాయతీ సమితిలోని రాయభూపాల పట్నం గ్రామంలో జూలై 30 వ తేదీన హరిజన దినోత్సవం జరిగింది. పలువురు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు. (వి వి.)

కాళహస్తిలో అష్టావధానం

కాళహస్తి, ఆగస్టు 7

శ్రీ కాళహస్తి సారస్వత సమితి ఆధ్వర్యమున శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో అష్టావధానం తిరుపతి ప్రాచ్య కళాశాల అధ్యాపకులు "శతావధాని" శ్రీ గౌరి పెద్దిరామసుబ్బశర్మ గారిచే జరుపబడినది.

సమితిఅధ్యక్షులు శ్రీ పి. వెంకట్రామయ్య అవధానులను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ వారిని కాశ్మీర్ శాలువతో సత్కరించారు. పృచ్ఛకులను పూలమాలలతో సత్కరించి ఆహ్వానించారు.

అష్టావధానం జయప్రదంగా నిర్వహింపబడిన తరువాత వారికి సమితితరపున, సమితి అభిమానులు వర్తకప్రముఖులు శ్రీ ఆర్. సీతాపతి మొదలియార్ ఆర్థిక సహాయంతో వారిని అర్ఘ్యపాద్యాలతో సత్కరించారు.

డ్రైనేజ్ సెస్సుకు వ్యతిరేక పోరాటం

అమలాపురం తాలూకా రైతుసంఘ కార్యక్రమం

అంబాజీపేట, ఆగస్టు 7

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా రైతు సంఘ జనరల్‌బాడీ ఈ నెల 1వ తేదీన టి కొత్తపల్లిలో శ్రీ పుసులూరి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సమావేశమైంది. సమావేశానికి సుమారు 200 మంది రైతులు హాజరయ్యారు. డ్రైనేజి సెస్సు విధించుట చాల అన్యాయమని ప్రభుత్వానికి ఇది తగనిపని అని డ్రైనేజి సెస్ అక్రమ అమలు జరగకుండా పోరాడాలని అవసరమైతే హైకోర్టులో రిట్‌పిటీషన్ దాఖలుచేయాలని సమావేశం నిర్ణయించింది. కార్యక్రమం అమలుకై సమావేశంలో అక్కడికక్కడే రు. 700 లు నిధి వసూలు అయింది.

సమావేశం రూపొందించిన కార్యక్రమం అమలుపర్చుటకై శ్రీ పుసులూరివెంకటేశ్వర్లు తాలూకారైతుసంఘం అధ్యక్షుడు)-శ్రీ భూపతిరాజు అచ్యుత రామారావు, శ్రీ కాకర్లపూడి నరసింహరావు, శ్రీ కాకర్లపూడి రాజగోపాలరాజు, శ్రీ దంతులూరి జగన్నాధరాజు శ్రీ కూనపురెడ్డి కనకం, శ్రీ నడింపల్లి సూర్యనారాయణరాజు, శ్రీ వంగు కృష్ణమూర్తి, శ్రీ పట్టాభి వెంకటస్వామి శ్రీ రాయపురెడ్డి వెంకట్రామయ్య, శ్రీ పుసులూరి సత్యనారాయణమూర్తి, (కోశాధిపతి) గార్లతో కార్యవర్గ సంఘాన్ని సమావేశంలో ఎన్నుకొన్నారు. (వి. వి)

ఖమ్మం మునిసిపల్ కౌన్సిల్ రాష్ట్రమంత్రి శ్రీ వెంగళరావుకు పౌర సన్మానం జరిపింది.

నిడదవోలు జూనియర్ కాలేజీ తొలి అప్లికేషన్ను పంపకం చేసిన మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ బి. వి. యస్. యస్ రాజు, స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వి. రత్నం తదితరులు ఫోటోలో గలరు

నిడదవోలు జూనియర్ కాలేజి ప్రాథమిక కార్యక్రమం

నిడదవోలు, ఆగస్టు 6

నిడదవోలు జూనియర్ కాలేజిలో చేరే విద్యార్థులకు దరఖాస్తులు ఇచ్చుటకు స్థానిక హయ్యర్ సెకండరీ స్కూలులో జరిగిన కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్, కాలేజి కమిటీ అధ్యక్షుడు డా. బి. వి. ఎస్ ఎస్. రాజు ప్రారంభించారు.

మొదటి అప్లికేషన్‌ను కుమారి చిట్టూరి సుబ్బలక్ష్మికి ఇచ్చి కాలేజి ప్రాథమిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె సుబ్బారావు స్వాగతం చెప్పారు. కాలేజి కమిటీ అధ్యక్షులు డా. రాజు కాలేజి ఏర్పాట్లు కొరకు తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ఇతర వివాల సహకరించిన వారలకు అభినందనలు తెలిపారు. దేవస్థానం ట్రస్టీ శ్రీ నడుపల్లె సత్యనారాయణ మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిలర్, కాలేజి కమిటీ సభ్యులు టి. వి రత్నం అభినందనలు తెలిపారు.

బ్యాంకుల జాతీయకరణ బిల్లు

రాజ్యసభ సభ్యుల మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

గత వారం లో-సభ ఆమోదించబడిన బ్యాంకుల జాతీయకరణ బిల్లుకు నేడు రాజ్యసభలో జరిగిన చర్చలో పలువురిమద్దతు లభించింది.

కొద్దిసేపు మాత్రం జనసంఘ్, స్వతంత్ర సభ్యులు చర్చ జరగకుండా అవరోధం కల్పించారు.

స్వతంత్ర, జనసంఘ్ సభ్యులు మినహా రాజ్యసభలో మిగతా సభ్యులందరూ బ్యాంకుల జాతీయాన్ని బలపరిచారు, చర్చ నాలుగు గంటలసేపు జరిగింది

కాంగ్రెసు సభ్యులు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, ప్రధానిని అభినందించారు.

కమ్యూనిస్టు. ఎస్. ఎస్. పి.. పి.ఎస్.పి. సభ్యులు ప్రధానిని అభినందిస్తూ విదేశ బ్యాంకుల్ని. ఎగుమతి. దిగుమతి వాణిజ్యాన్ని కూడా జాతీయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బిల్లును బలపర్చిన వారిలో శ్రీ భూపేష్ గుప్తా, కె ఎస్. రామ్ (కమ్యూ). రాజ్ నారాయణ్ (ఎస్. ఎస్. పి.) బంకా బిహారీదాస్ (పి. యస్. పి.), బాబుభాయి చినాయ్ (కాం), ప్రభృతులున్నారు.

బస్సు డ్రైవర్‌పై ఛార్జిషీటు దాఖలు

అంబాజీపేట, ఆగస్టు 6

తూర్పుగోదావరిజిల్లా, బండార్లంక సమీపంలో కౌశికపంటెనవద్ద జూన్ 30 వ తేదీన సంభవించిన దుర్ఘటనకు కారకుడైన బస్ డ్రైవరు శ్రీసంగేటి రామచంద్రరావుపై భారత శిక్షాస్మృతి 304 ఎ సెక్షన్ క్రింద నేరారోపణ చేస్తూ అమలాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటుముందు జూలై 31 వ తేదీన అంబాజీపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఛార్జిషీట్ దాఖలు చేశారు.

అంబాజీపేటకు చెందిన శ్రీ నార్కెడిమిల్లి వెంకట్రాజు అను వ్యక్తి సైకిల్ పై వెళ్ళు చుండగా బస్సు డీకొన్న ఫలితంగా తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మృతిచెందాడు. (వి. వి.)

పిఠాపురం తాలూకాలో 'కూలి వంతు' చందాలు

పిఠాపురం, ఆగస్టు 6

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం తాలూకాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ భూపతి వెంకటపతిసత్యం, పిఠాపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ చిట్టాబత్తిన్న ఇద్దరుకలిసి ఒక పూటలో 9 కూలిసంఘ సభ్యులకు సంవత్సరం చందాదార్లుగా చేర్చారు. ఈ తాలూకా చందాల కోటా 20 మాత్రమే.

శ్రీ వీరేశలింగం స్మృతిపట్ల ప్రభుత్వ ఉదాసీనతకు నిరసన

రాజమండ్రి, ఆగస్టు 6

ఆనాటి సామాజికహీనపరిస్థితులమీద ధ్వజమెత్తి,సమాజంలో జరుగుతున్న అక్రమాలను రూపుమాపి, తెలుగు ప్రజలు అనుభవిస్తున్న వైభవాలను అంతమొందించి,నారిలో తియ్యదనాలను, ప్రయత్నపూర్వ ఆశాజ్యోతుల్ని వెలిగించిన నవయుగవైతాళికుడు, నవ్యాంధ్ర నిర్మాత, సాహితీవేత్త అయిన శ్రీ కందుకూరి వీరేశలింగం స్మృతిపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న ఉదాసీన వైఖరికి స్థానిక వీరేశలింగం సాంస్కృతిక సమితి నిరసన తెలియ చేసింది.

శ్రీ వీరేశలింగం సాంస్కృతిక సమితి కార్యదర్శి శ్రీకొట్టాపు లక్ష్మణస్వామి క్రింది ప్రకటన గావించారు.

గత కొన్ని సంవత్సరాలనుండి పట్టణంలోని యువజన సంఘాలు. ప్రజాహిత సంస్థలు శ్రీ వీరేశలింగం స్మృతికి చిహ్నంగా తపాలాబిళ్ళను ప్రచురించవలసిందిగా కోరుచున్నప్పటికీ ఈనాటివరకు కేంద్ర ప్రభుత్వం దృష్టికిరాకపోవడం చాలా విచారకరం, శోచనీయం.

తంతి-తపాలాశాఖ వారు 1970 సంవత్సరంలో 15 మంది ప్రముఖుల చిత్రాలతో తపాలా బిళ్ళలను ప్రచురిస్తున్నట్లు ప్రకటించారు. అందులో శ్రీ వీరేశలింగం చిత్రం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

రాజమండ్రిపౌరులు, యువజన సంఘాలు ప్రజాహిత సంస్థలు చిరకాలంగా కోరుచున్న శ్రీ వీరేశలింగం తపాలా బిళ్ళను 1970 లో ప్రచురించే తపాలా బిళ్ళలతో జతపర్చవలసిందిగా కోరుచున్నాము.

యుగపురుషు శ్రీ వీరేశలింగం స్మృతిపట్ల కేంద్రప్రభుత్వం ఉదాసీన వైఖరిని విడనాడి 1970 ఏప్రియల్ 16 వ తేదీన శ్రీ వీరేశలింగం జయంతికి తపాలా బిళ్ళను విడుదల చేయాలని, శ్రీ వీరేశలింగం సాంస్కృతిక సమితి తరఫున అర్థిస్తున్నాము."

ఏలూరు కాలేజి విద్యార్థి సంఘ ఎన్నికలు

ఏలూరు, ఆగస్టు 6

స్థానిక సర్ సి. ఆర్. ఆర్. కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ బి. వి. రామనర్సు (3 వ బి. కాం.) ఉపాధ్యక్షులుగా శ్రీ ఆర్. కృష్ణ గోపాల్ (2 వ బి. ఎ) కార్యదర్శిగా శ్రీ కె. కోటేశ్వరరావు (ప్రథమ బి. ఎస్. సి.) సహాయ కార్యదర్శిగా శ్రీ వి.వి. రాఘవరావు (పి. యు. సి) ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. కృష్ణయ్య ప్రకటించారు.

జూనియర్ కాలేజీ ప్రారంభానికి ప్రభుత్వ అనుమతి

స్థానిక సర్ సి. ఆర్. ఆర్. కళాశాలలో జూనియర్ కాలేజి 4 సెక్షన్లుతో ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

సెక్షన్‌కు 80 మందిచొప్పున ఈ రెండు సంవత్సరాల ఇంటర్ మీడియట్ కోర్సుకు విద్యార్థులను చేర్చుకొంటారు ఇందులో తెలుగు బోధనా భాష ఒక సెక్షన్ వుంటుంది.

ఇదే విధంగా ఏ. సి. కళాశాల గుంటూరు వి. ఎస్. ఆర్ కళాశాల తెనాలి కూడా ప్రభుత్వ అనుమతి లభించింది.

వి. వి.

చిత్తూరుజిల్లా ప్రతిపాడు వద్ద అధునాతనమైన ఆసుపత్రి

తిరుపతి, ఆగస్టు 7

రెడ్ క్రాస్ సంస్థవారు చిత్తూరుజిల్లా పలమనేరు తాలూకా ప్రతిపాడువద్ద అధునాతనమయిన ఆసుపత్రిని రు 30 వేల ఖర్చుతో నిర్మించనున్నట్లు చిత్తూరుజిల్లాకలెక్టరు తెలియజేసిరి. వైద్యశాలల సౌకర్యం తక్కువగా వున్న ఆ ప్రాంతపు ప్రజలకు దాగా ఆసుపత్రి వుపకరించగలదని ఆయనతెలియజేశారు. ఈ ఆసుపత్రి అభివృద్ధికి తాము శక్తివంచనలేక సహకరించగలమని జిల్లా మెడికల్ ఆఫీసరు డా. ఆంజనేయులునాయుడు చెప్పారు.

(వి. వి.)

సభలు - సమావేశాలు

గుంటూరు తాలూకా, రైతుసంఘ కార్యవర్గ సభ్యులు, ఆహ్వానితుల సమావేశం ఆగస్టు 11 వ తేదీన గుంటూరులో జరుగుతుంది. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు సమావేశానికి హాజరౌతారు

పశ్చిమ ఇరియన్‌కు స్వయం ప్రతిపత్తి

జకార్తా, ఆగస్టు 7

పశ్చిమ ఇరియన్‌కు 1981 నాటికి సంపూర్ణ స్వయంనిర్ణయ ప్రతిపత్తి యివ్వబడుతుందని ఇండోనీషియా దేశీయాంగమంత్రి మేజర్ జనరల్ అమీర్ మచ్‌ముద్ చెప్పారు.

పశ్చిమ ఇరియన్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ స్వయం నిర్ణయ ప్రతిపత్తి యివ్వటానికి కావలసిన ఏర్పాట్లు వచ్చే నెల నుంచి ప్రారంభం అవుతాయి.

1969 - 70లో ఈ ప్రాంతం అభివృద్ధికి రు 55 8 కోట్లు కేటాయించామని అన్నారు.

'పోలీసులపట్ల లొంగుబాటు ప్రదర్శించే సమస్యేలేదు

బెంగాల్ ముఖ్యమంత్రి స్పష్టీకరణ

కలకత్తా, ఆగస్టు 6

పశ్చిమ బెంగాల్ శాసన సభలో పోలీసులు అనుసరించిన పైశాచిక పద్ధతులపట్ల ప్రభుత్వం లొంగుబాటు ప్రదర్శించే సమస్యేలేదు అని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ చెప్పారు.

శాసన సభలో ఘాతుక చర్యలకు పూనుకున్న పోలీసులపట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలని అఖిలభారత పోలీసు సంఘఅధ్యక్షుడు రామానంద తివారీ సూచనను వారు తిరస్కరించారు.

ప్రపంచంలో మరెక్కడా పోలీసులు శాసన సభపై దాడిచేసిన ఘటనలేదని తాను వారితో చెప్పినట్లు పత్రికల వారితో అజయ్ ముఖర్జీ చెప్పారు. ఆ దాడికి సంబంధించిన వారిపట్ల అటి లొంగుబాటు ప్రదర్శించేది లేదని స్పష్టం చేశారు.

శాసన సభపై దాడి జరుపుతున్నట్లు పోలీసులు ముందుగా తెలియపరచలేదనీ, అలాగే తాముకూడా వారికికారణం తెలపవలసిందిగా కోరుతూ నోటీసులు యివ్వనవసరం లేదనీ బాసు అన్నారు.

మాస్కోకు త్వరలో భారత ప్రతినిధివర్గం

దీర్ఘకాల వాణిజ్య ఒప్పందంపై చర్చలకు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

తొమ్మండుగురు సభ్యులతోకూడిన అధికార ప్రతినిధివర్గం, విదేశీ వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. సి. అలెగ్జాండర్ నాయకత్వాన ఆగస్టు 10 వ తేదీన మాస్కో వెళ్ళనున్నది. వచ్చే ఐదు సంవత్సరాలకు దీర్ఘకాలిక వాణిజ్యం, చెల్లింపు ఒప్పందంపై సోవియట్ యూనియన్‌తో తొలిసారి చర్చల నిమిత్తం పై ప్రతినిధివర్గం వెళ్ళనున్నది.

1970 డిసెంబరు 31 తో ప్రస్తుత ఐదు సంవత్సరాల ఒప్పందం గడువు పూర్తవుతుంది.

1971-75 సంవత్సరాల మధ్య భారత్‌లో ఉత్పత్తి అయిన సరుకుల ఎగుమతులను విస్తృతం చేసేందుకు. మారిపోతున్న భారత ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా సోవియట్ యూనియన్ నుండి చేసుకుంటున్న దిగుమతుల విధానంలో మార్పు ప్రవేశపెట్టేందుకుగల అవకాశాలు. భారత్ - సోవియట్ వాణిజ్యాభివృద్ధి అంశాలను ఆగస్టు 11 నుండి ప్రారంభం కానున్న సంప్రతింపులలో ప్రత్యేక స్థానం యిస్తాయి.

సోవియట్ యూనియన్‌కు భారత ఎగుమతులు 1968 లో రు 189 కోట్లకు చేరుకున్నాయి. 1969 లో రు. 155 కోట్లకు చేరుకుంటాయని భావించబడుతోంది.

కావలి ఎలక్ట్రిసిటీ ఉద్యోగి నిరశనం

కావలి, ఆగస్టు 7

ఎలక్ట్రిసిటీశాఖలో హెల్పర్‌గా పనిచేస్తున్న శ్రీ టాగూర్‌సింగ్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ముందు నిరాహారదీక్షను ప్రారంభించారు.

నామినల్ మస్టర్ రోల్ కార్మికుల కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ ఈ నిరాహార దీక్షను ప్రారంభించారు. దశలవారి నిరాహార దీక్షలు 5 రోజుల వరకు కొనసాగుతాయి. కోర్కెలు పరిష్కరించకపోతే నిరవధిక నిరాహార దీక్షను కొనసాగిస్తారు.

వెయ్యిమందికిపైగా నక్సలైట్ల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 7

ఎంతమంది నక్సలైట్లను అరెస్టు చేసిందీ వెల్లడించడానికి పోలీసులు నిరాకరిస్తున్నప్పటికీ, వెయ్యిమందికి పైగానే అరెస్టు చేసినట్లు అనధికార అంచనాలు తెలుపుతున్నాయి.

మాసం రోజుల లోపల నక్సలైట్లను అణచివేస్తానని శ్రీ వెంగళరావు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ వెంగళరావు హోం మంత్రి అయిన అనంతరం ఏజన్సీ ప్రాంతాలలోనే గాకుండా మైదాన ప్రాంతాలలో కూడా నక్సలైట్లను పెద్దయెత్తున అరెస్టు చేస్తున్నారు.

ఏజన్సీ ప్రాంతాలలోని అడవులలో నక్సలైట్లను ఏరివేసే కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. ప్రముఖ నక్సలైట్ల అరెస్టుల వలన నక్సలైట్లలో కొంత మేరకు నిరుత్సాహం ఆవరించినట్లు కొన్ని వర్గాలు తెలుపుతున్నాయి.

వరంగల్లు జిల్లాలో

వరంగల్లుజిల్లా ములుగు తాలూకా రంగాపూర్ గ్రామానికి 6 మైళ్ళ దూరంలోనున్న దట్టమైన అడవిలోనున్న నక్సలైట్లకు,పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణలో ఒక నక్సలైటు గాయపడ్డాడు.

ఒక రైఫిల్, నాటుబాంబులు, వెండి సామానులు, ఒక ట్రాన్సిస్టరు, కాకియూనిఫారంలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని అధికార వర్గాలు ప్రకటించాయి.

అక్కడి రహస్య కేంద్రంలో పెద్దఎత్తున మందులను, బియ్యంతో సహా ఆహార పదార్థాలను, అక్కౌంటు పుస్తకాలను, పార్టీ సాహిత్యాన్ని దాచివేశారని ప్రకటించారు.

గాయపడిన నక్సలైటు రహస్య కేంద్రం వద్ద కావలా కాస్తున్నాడు ఇతర నక్సలైట్లతోపాటు అతను కూడ తప్పించుకొని అడవులలోకి వెళ్ళిపోగలిగాడని ఆ ప్రకటన తెలిపింది.

ఆంధ్ర, ఒరిస్సా అధికారుల ఉన్నత స్థాయీ సమావేశం

నక్సలైట్ల కార్యకలాపాలపై

హైదరాబాద్, ఆగస్టు 6

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దులోని ఏజన్సీప్రాంతాలలో నక్సలైట్ల కార్యకలాపాలను అణచివేయడానికి మార్గాలను అన్వేషించే నిమిత్తం ఆగస్టు 11 వ తేదీన ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల అధికారుల ఉన్నతస్థాయీ సమావేశం జరుగుతుంది.

ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, హోంశాఖ కార్యదర్శులు, పోలీసు ఇన్స్‌పెక్టరు జనరల్స్ హాజరవుతారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసుఇన్స్‌పెక్టరుజనరల్ శ్రీ ఆత్మజయరాం, మరొక డిప్యూటీ పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ నేడు విశాఖపట్టణం వెళ్ళారు. రాష్ట్ర హోంమంత్రి శ్రీ జె వెంగళరావుతోపాటు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా ఇతర అధికారులు ఆగస్టు 8 వ తేదిన విశాఖకు వెళతారు.

శ్రీ వెంగళరావు, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలకు చెందిన నలుగురు మంత్రులు ఆగస్టు 8 వ తేదీనుంచి నక్సలైట్లు ఉన్న ఏజన్సీప్రాంతాలలో పర్యటిస్తారు.

లారీతో టాక్సీ ఢీ; ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 7

విజయవాడవైపు వస్తున్న టాక్సీ ఒకటి చౌటుప్పల్‌వద్ద నేడు లారీతో ఢీ కొన్న ఫలితంగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడినవారిలో రుక్మిణి, అన్నపూర్ణ అనే బాలికలు, ఒక యువకుడు వున్నారు

టాక్సీ డ్రైవరుకు కొద్దిపాటి గాయాలు తగిలాయి. గాయపడినవారిందరిని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఎదురుగా సైకిల్ పై వస్తున్న వ్యక్తిని ప్రమాదం నుండి తప్పించేందుకు టాక్సీ డ్రైవర్ ప్రయత్నిస్తుండగా లారీతో టాక్సీ ఢీ కొన్నట్లు తెలుస్తున్నది.

పార్లమెంటు సభ్యుల దినభత్యం హెచ్చింపు బిల్లు

లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పార్లమెంటు సభ్యుల దినభత్యాన్ని పెంపుచేసే బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది

బిల్లు ప్రకారం పార్లమెంటు సభ్యుల దినభత్యం రు. 31 నుండి రు. 51 కి పెంచటంతోపాటు, అదనపు ప్రయాణ సౌకర్యాలు, యింకా యితర సౌకర్యాలు కలుగచేస్తారు.

కమ్యూనిస్టు, యస్.యస్.పి., జనసంఘ్ సభ్యులు దినభత్యాన్ని పెంచేందుకు వ్యతిరేకించారు. అయితే బిల్లులోని యితర అంశాల పట్ల హర్షం ప్రకటించారు.

కమ్యూనిస్టుసభ్యులు అసమ్మతి తెలియచేస్తుండగా బిల్లును మూజువాణీ ఓటింగుతో ఆమోదించారు

తిరిగి ఈరోజు ప్రారంభమయిన చర్చ సందర్భంగా ప్రవేశపెట్టిన రెండు అధికార సవరణలను కూడ ఆమోదించారు.

తమిళ యువజన కాంగ్రెసు నాయకుని రాజీనామా

మద్రాసు, ఆగస్టు 6

గత వారాంతంలో జరిగిన తమిళనాడు యువజన కాంగ్రెసు సదస్సు నిర్ణయాలపట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తూ రాష్ట్రఆర్గనైజరు శ్రీ కె. ఆనందన్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చారు.

ప్రజల కోర్కెలను డి. యం. కె. ప్రభుత్వంచేత గుర్తింపచేసేందుకు శక్తివంతమైన కార్యాచరణను రూపొందించడంలో కడలూరు సభ విఫలమైందని తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షునికి వ్రాసిన లేఖలో ఆనందన్ స్పష్టం చేశారు. జాతిపిత గాంధీజీపట్ల డి. యం. కె. ప్రభుత్వం చూపవలసిన గౌరవాన్ని చూపడంలేదనీ ఆయన అన్నారు. అనేకప్రాంతాల్లో తగినన్ని చౌకడిపోలు పెట్టలేదనీ, బియ్యం సరఫరా తగినంతగా లేనందుకు, జౌళి మిల్లులను శాశ్వతంగా మూసివుంచినందుకు, పరిపాలనా నిర్వహణ లోపభూయిష్టంగా వున్నందుకు వ్యతిరేకత తెలుపుతూ ఉద్యమం నడపాలని ఆనందన్ తెలిపారు.

కడలూరు సదస్సుకు శ్రీయుతులు కామరాజ్, [illegible] (కేంద్రస్టేట్‌మంత్రి) సి. సుబ్రహ్మణ్యం (టి. యన్. సి. సి. అధ్యక్షుడు) హాజరయ్యారు.

కేరళలో జీడి కార్మికుల సమ్మె

క్విలన్, ఆగస్టు 7

క్విలన్ చుట్టుపట్లగల జీడిపప్పు ఫ్యాక్టరీలలో పనిచేసే లక్షమంది కార్మికులు నేడుదయం నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ ఏడాదికి సంబంధించిన బోనసు వివాదం సంప్రదింపులద్వారా పరిష్కారం గాకపోవటంతో, ఎ.ఐ.టి. యు సి, ది యస్.టి. యు సి. యు. టి. యు సి.లకు అనుబంధంగా వున్న కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు యిచ్చాయి.

గత మూడు వారాలలో నాల్గు దఫాలు కార్మిక నాయకులు రాజీ సంప్రదింపుల్లో పాల్గొన్నారు.

యిదివరకు 8 శాతం వేతనాన్ని బోనస్‌గా యివ్వగా, ఈ యేడాది 6 శాతం మించి యివ్వడానికి యజమానులు మొండికెత్తటంతో వివాదం ప్రారంభం అయింది.

ఖమ్మం జిల్లాలో పాఠశాలల పనులు ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 7

ఖమ్మం, కొత్తగూడెం, [illegible]లోని 6 పాఠశాలలుమినహా ఖమ్మంజిల్లాలోని అన్ని పాఠశాలలను నేటి నుండి ప్రారంభిస్తారు.

ఈ విషయాన్ని హోంశాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ తెలియచేశారు.

104 ఉన్నత పాఠశాలలు 95 [illegible], 4 మాల్టీపర్పస్ సెకండరీ స్కూల్సు మొత్తం 1201. ప్రాథమిక పాఠశాలలు రేపటినుండి ప్రారంభమవుతాయని విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వెంగళరావు అన్నారు. తల్లిదండ్రులనుండి వస్తున్న అనేక అభ్యర్థనల మేరకు పాఠశాలలను తెరవటం జరుగుతున్నదని అన్నారు.

పాఠశాలలను తిరిగి ప్రారంభించే విషయమై [illegible] జిల్లా కలెక్టరు అధికారి [illegible]. తెలంగాణా ఆందోళన సందర్భంగా తెలంగాణా ప్రాంతంలో గత జనవరి నుండి పాఠశాలలు మూసివేయబడివున్నాయి.

లక్కదీవులకు విదేశీ నౌకల రాక వార్త అబద్ధం: విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7

హిందూమహాసముద్రంలోని లక్కా దీవులకు గానీ, యితర భారతదేశ దీవులకు గానీ విదేశీ నౌకలు ఏవీ రాలేదని నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల కాలంలో విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

కరాచీ సమీపంలో పాకిస్తాన్ నౌకా స్థావరం నిర్మించుకోవటానికి సోవియట్ యూనియన్ తన సహకారం యిస్తున్నదీ లేనిదీ భారత ప్రభుత్వానికి తెలియదని ఆయన చెప్పారు

చేపలుపట్టడంలో పాకిస్తాన్‌తో సోవియట్ యూనియన్ సహకరిస్తోందని శ్రీ సయ్యద్ అహమ్మద్‌కు మంత్రి చెప్పారు.

మన అనుమతిలేకుండా ఏ ప్రాంతీయ జలాల్లో విదేశీ నౌకలు రాలేదనీ మన ప్రాంతీయ జలాల్లో విదేశీ నౌకలు ఎప్పుడూ శాశ్వతంగా తిష్ఠవేసుకుని వుండా, యీ మో [illegible] తెలియదని [illegible] ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

హిందూమహాసముద్రం శాంతి, సహకారాలకు కేంద్రంగా [illegible] భారత ప్రభుత్వం [illegible]. ఈ ప్రాంత [illegible] భారత ప్రభుత్వం [illegible] అన్నారు.

పై అంశాలపై [illegible] అభిప్రాయాలు [illegible] దేశాల అభిప్రాయాలు [illegible] పరిశీలిస్తున్నట్లు అన్నారు.

భారత ప్రాంతీయ జలాల్లో విదేశీ నౌకలు వచ్చి తిరుగుతున్నట్లు డాక్టర్ భాయిమహావీర్‌కు దినేష్‌సింగ్ సమాధానం చెప్పారు

సమైక్య రాష్ట్రానికి ఖమ్మంజిల్లాలో 90 శాతం ప్రజల అనుకూలత

హైదరాబాద్, ఆగస్టు 7

ఖమ్మంజిల్లాలో 90 శాతం ప్రజలు సమైక్య రాష్ట్రానికి అనుకూలంగా వున్నారని హోంమంత్రిజలగం వెంగళరావు ప్రకటించారు

తమ స్వంత జిల్లాఅయిన ఖమ్మంలోని 5 తాలూకాల్లో పర్యటించి శ్రీ వెంగళరావు నేడిక్కడకు తిరిగి వచ్చారు. సమిష్టిగా మీటింగులలో ప్రసంగించేందుకు తనతో పాటు పాల్గొనవలసిందిగా శ్రీ వెంగళరావు ప్రత్యేక రాష్ట్రవాదులకు విజ్ఞప్తి చేశారు. తమ భవిష్యత్తు విషయమై ప్రజలు నిర్ణయించేందుకు యీ విధంగా అవకాశం యివ్వాలని అన్నారు. ఈ విషయంపై రాజీనామా చేసి ఖమ్మం జిల్లాలో తిరిగి పోటీచేయవలసిందిగా ఆయన సవాల్ చేశారు.

తెలంగాణా ప్రజలను రెచ్చగొడుతున్నట్లు తనమీద వచ్చిన విమర్శను ఆయన త్రోసిపుచ్చారు. ప్రజా సమితి నాయకులే రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.

గత 17 సంవత్సరాలలో జరిగిన తప్పుల కన్న ప్రస్తుత ఉద్యమం ఎక్కువ హాని, నష్టాన్ని తెలంగాణాకు కలిగించిందని శ్రీ వెంగళరావు అన్నారు. అటవీ, ఎక్సైజ్, అమ్మకం పన్ను రెవిన్యూలు వసూలులో 50 శాతం పడిపోయినందువలన కొంత కాలానికి అదనపు నిధులు వుండవని అన్నారు.

గిరిజనుల దుర్భర జీవన పరిస్థితులు

ముఖ్యమంత్రికి శాసనసభా కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ రాజేశ్వరరావు మెమోరాండం

హైదరాబాద్, ఆగస్టు 7

రాష్ట్రంలోని 16 లక్షల గిరిజన ప్రజల దుర్భర జీవన పరిస్థితులను వివరిస్తూ శాసనసభలోని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నిన్న ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు.

అణగద్రొక్కబడి, క్షీణిస్తున్న పరిస్థితులలో జీవనం చేస్తున్న గిరిజనులు మామూలు మానవులుగా జీవించేందుకు అవకాశం యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ కోర్కెపై వారు సాగిస్తున్న న్యాయమైన ఆందోళనను రాష్ట్రప్రభుత్వం ప్రజావ్యతిరేక, పాశవిక విధానాలద్వారా అణచివేయచూస్తున్నది అని ఆ మెమోరాండంలో పేర్కొన్నారు.

గిరిజనులు నివసిస్తున్న ప్రదేశాలన్నింటిని పోలీసు శిబిరాలుగా [illegible]. ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పోలీసు క్యాంపులు గిరిజనులపై నిర్బంధకాండను కొనసాగిస్తున్నాయి.

భూస్వాములు, వడ్డీవ్యాపారస్తులు ఫారెస్టు అధికారుల దోపిడీకి గిరిజనులు నిరంతరం గురవుతున్నారు అని ఆ మెమోరాండంలో పేర్కొన్నారు.

మెమోరాండంలో ఇంకా ఇలా వున్నది :

"పోడు" వ్యవసాయం ఇంకా కొనసాగుతున్నది. స్థిరంగా వ్యవసాయం చేసుకొనేందుకు సహాయం చేసేందుకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు. వడ్డీ వ్యాపారస్తులు, భూస్వాములు గిరిజనులచే సాగుకు తీసుకవచ్చిన పొలాలపై స్వాధీనం చేసుకుని, వారిని వెళ్ళగొట్టుతున్నారు. ఈ దోపిడీని వ్యతిరేకించి న్యాయమైన కోర్కెలపై ఆందోళన సాగిస్తున్న గిరిజనులను అరెస్టుచేసి, నక్సలైట్లనే పేరుతో కాల్చి చంపుతున్నారు. ఈ పద్ధతికి స్వస్తి చేయాలి.

గిరిజన ప్రాంతాలలో పోలీసు రాజ్యానికి స్వస్తిచెప్పి భూస్వాములు, వడ్డీవ్యాపారస్తులు స్వాధీనం చేసుకున్న భూమిని తిరిగి యిప్పించాలని గిరిజనులు చేస్తున్న డిమాండ్‌ను పరిష్కరించాలి. భూముల రక్షణకు ప్రభుత్వం హామీయివ్వాలి.

స్థానిక వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేయాలి. రిజర్వు ఫారెస్టు విస్తృతీకరణ ప్రణాళికను విరమించుకోవాలి.

ఫారెస్టు అధికారుల దోపిడీని అంతం చేసేందుకు ఫారెస్టు పనికి కనీసవేతనం 5 రూపాయలను నిర్ణయించాలి. పాత ఋణాలపై మారటోరియం ప్రకటించి, గిరిజనుల అభివృద్ధి కార్పొరేషన్ ఉత్పత్తిచేసే అటవీ ఫలసాయానికి ఎక్కువరేట్లను యివ్వాలి.

అన్నిటికన్న ముందు వారంటులేకుండా ప్రజలను అరెస్టుచేయటం, నక్సలైట్లపేరుతో కాల్చివేయటం మొదలయిన పద్ధతులకు స్వస్తి చెప్పాలి.

వెనుకబడిన గిరిజనులపై నిర్బంధ విధానాలను మానివేసి, ఆందోళన చేస్తున్న గిరిజనుల సమస్యలను పరిష్కరించవలసిందిగా ముఖ్యమంత్రికి మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

తమిళనాడులో రెండు ఆరుబయలు జైళ్ళ నిర్మాణం

మధుర, ఆగస్టు 6

తమిళనాడు ప్రభుత్వం మరి రెండు ఆరుబయలు జైళ్ళను ఏర్పాటు చేయటానికి నిశ్చయించింది. ప్రస్తుతం తంజావూరు జిల్లాలో ఒక ఆరుబయలు జైలువున్నది.

జైళ్ళ ప్రధానాధికారి పైవిషయాన్ని తెలియజేస్తూ ఆరుబయలు జైళ్ళ నిర్మాణాని కవసరమగు స్థలాన్ని సేకరించవలసిందిగా ప్రభుత్వం జిల్లాకలెక్టరును కోరిందన్నారు.

వాసుదేవరావు విమర్శ

(1 వ పేజీ తరువాయి)

అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం నిర్వహిస్తున్న నాయకుల పిల్లలు ఆంధ్ర, మైసూరు సైనిక స్కూళ్ళలో చదువుకుంటున్నారు. ఇదే సందర్భంగా పాఠశాలలు మూసివేసినందువలన తెలంగాణాలోని పేద ప్రజల పిల్లలు చదువులేక చాల నష్టపోతున్నారు అని శ్రీ రావు అన్నారు.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించేందుకు ముందుకు రావలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఫ్యూడల్ తరహా సమాజాన్ని స్థాపించేందుకు ప్రయత్నిస్తున్న శక్తుల ప్రయత్నాలను వమ్ము చేయవలసిందిగా ప్రజలను కోరారు. తెలంగాణ ప్రజాసమితి ముసుగులో వెనుకబడిన తెలంగాణా ప్రాంత నాయకులుగా యీ శక్తులు ఫోజుపెట్టటం హాస్యాస్పదమనిఅన్నారు.

సమావేశంలో మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే, పరిపాలన వ్యయం పెరిగిపోతుందని సామాన్య ప్రజలు పన్నులు చెల్లించేవారు మరింతయిబ్బందులకు లోనవవలసి వస్తుందని అన్నారు.

ఇరిగేషన్, ఆయకట్టు అభివృద్ధి విషయంలో ప్రస్తుత ఆందోళన హానికలిగించిందని శ్రీ రెడ్డి అన్నారు.

చూడండి, మరోమారు చూడండి

నా జొన్నచేలకు సోనా ఎరువు చేసినమేలు చూడండి.

రెండువిధాల పనిచేసే యీ సోనాతో పుష్కలంగా పంటలు పండించుకొని రెండుచేతులా ఎలా ఆర్జించుకుంటున్నానో చూడండి.


నిరుడు పంటలు సరిగ్గా పండక, బాగా నష్టపోయాను. అలాంటప్పుడే మా టి. డి. ఓ. సోనా ఎరువును వాడమని సలహా యిచ్చారు. సోనా తక్కువగా వాడినాసరే మొక్క తిరుగా, త్వరగా మొలిచి, ఏపుగా ఎదుగుతుందని చెప్పారు.
అంతే! సోనా ఎరువును వాడటం మొదలుపెట్టాను. ఈరకం ఎరువుల్లోకల్లా సోనాలో [illegible] బాగా నిల్వ వుంటుందని తెల్సుకున్నా. ఖర్చు కూడా కల్సివస్తుంది. ఎందుకంటే రవాణాకు, నిల్వ చేసేందుకు అయ్యేఖర్చులు చాలా తక్కువ.
నిజంగా, సోనా రెండువిధాల అద్భుతంగా పనిచేస్తుంది. జొన్న మొక్క దృఢంగా ఆరోగ్యంగా పెరుగుతుంది.

SONA
సోనా
కాల్షియం అమ్మోనియం నైట్రేట్ 25%N

ఉచితం
ఈ కూపన్‌ను పూర్తి చేసి యీ చిరునామకు పంపి సోనా వివరాలను ఉచితంగా పొందండి. బాక్సు నెం॥664 కలకత్తా-1
VIS-14
పేరు ____________
____
చిరునామా ____________
____


SONA
FERTILIZER
GRS WT 50 KG NET WT
DON'T USE HOOKS FOR LIFTING
IN DRY PLACE AND AWAY FROM
HSL FERTILIZER PLANT, ROURKELA

సోనా — పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు. హిందూస్థాన్ స్టీల్ ఉత్పత్తి

స్వాతంత్ర్య దినోత్సవ
ప్రత్యేక సంచిక
వెలువడింది
ప్రగతి
సచిత్రవారపత్రిక
వెల : 40 పైసలు మాత్రమే
నేడే మీ సమీపంలోని
బుక్ స్టాలులో మీ కాపీని తీసుకోండి.

రామారావ్
7 వ.వారం
బాలాజీ ఫిలిమ్స్‌వారి
మామకు తగ్గ కోడలు
దర్శకత్వం
సి.యస్.రావు.B.A.(Litt) • సంగీతం యస్.రాజేశ్వరరావు
ఆంధ్రా:రాయల
సీడెడ్:జయలక్ష్మి
నైజాం:ఉషా
KE


నేడే చూడండి ఉదయం ఆటలో..!
విజయవాడ..శేష్‌మహల్ | ఏలూరు..కేసరి
వైజాగ్..చిత్రాలయ | తెనాలి...స్వరాజ్య
కాకినాడ..ప్యాలెస్ | గుంటూరు..శ్రీనివాస
మచిలీపట్నం..మినర్వా | నెల్లూరు..కనకమహల్
✻ 9 & 10 తేదీల్లో కూడా ఉదయం ఆటలు గలవు
దిలీప్‌కుమార్ & వైజయంతిమాల
చాలా కాలానికి కలిసి నటించిన భారీ చిత్రం
సంఘర్ష్
ఈస్ట్‌మన్‌కలర్
మరియు బలరాజ్‌సహానీ..సంజీవకుమార్
సంగీతం నౌషాద్
దర్శకత్వం..
H.S. రవైల్
రిలీజ్..
రాజశ్రీ పిక్చర్స్
ప్రైవేట్
లిమిటెడ్
Geetha
SUVARNA


STUDIO Keerthi
నాగావళి (విజేతా) ఫిలిమ్సు వారి...
జరిగిన కథ
కథ-దర్శకత్వం: కె.బాబూరావు నిర్మాత: కె.ఎ.ప్రభాకర్
6 వ.వారం
JOTHEE

ఫల్గుణా పిక్చర్స్ వారి
జగత్ కిలాడీలు
PHALGUNA
దర్శకత్వం
ఐ.యన్.మూర్తి
నిర్మాతలు
పి.ఏ.కోటేశ్వరరావు.B.A.
కె.రాఘవ
3 వ.వారం

నేడే చూడండి! మ్యాట్నీలలో...
శ్రీ శ్రీనివాస ఫిలింస్ సమర్పించు
ఆదర్శ పెళ్ళిళ్ళు
నిర్మాత: బి.కృష్ణయ్య
దర్శకత్వం: శ్రీధర్
మాటలు, పాటలు: అనిసెట్టి
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: ఎం.యస్.విశ్వనాథం
& ఎ.ఎ.రాజ్.
కూర్పు: కె.దాశరథి
ప్రఖ్యాత దర్శకుడు "శ్రీధర్"
ఊటీలో చిత్రించబడిన
బ్రహ్మాండమైన "ఈస్ట్‌మన్
కలర్ చిత్రం."
పూర్ణా రిలీజ్
RANG
RAMDAS.K

[illegible]

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : బి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్. విజయవాడ-2